# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.31-01-2023 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.23-01-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/422- ది.31-10-2022 సోమవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/423- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/424- ది.17-05-2022న గల హానరరీ కంట్రోలర్ మెస్సర్స్ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీసు అర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ వారి లేఖను చదవడమైనది.

ది హానరరీ కంట్రోలర్ మెస్సర్స్ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ వారి లేఖ యందు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 1) వినోదా సినిమా దియేటర్ వద్ద గల టాయిలెట్, 2) మహంతి మార్కెట్ లో గల మొత్తము రెండు టాయిలెట్స్ ను నిర్మించి, నిర్వహించు మరియు బదిలీ చేయు (BOT) పద్ధతిపై 20 సంవత్సరములు నామినేషన్ పద్ధతిపై కేటాయించవలసినదిగా కోరియున్నారు. ఇదివరలో యిచ్చిన కాలపరిమితి ముగియనున్నందున మరియొక 20 సంవత్సరములు కేటాయించవలసినదిగా కోరియున్నారు.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ పరిధి లోని 1) వినోదా ధియేటర్ వద్ద 2) మహంతి మార్కెట్ లో గల రెండు టాయిలెట్స్ ను బి.ఓ.టి పద్ధతిపై సదరు మెస్సర్స్ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీసు ఇంటర్నేషనల్ సర్వీసు ఆర్గనైజేషన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ వారికి **20** సంవత్సరములు అప్పగించు విషయంలో తగు నిర్ణయం చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్9-108942/2022)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.281, తేది.31-10-2022 నందు వాయిదా వేయడమైనది)

4/425- విజయవాడ నగరపాలక సంస్థ డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్, 10 యం.జి.డి ప్లాంట్, రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్స్, మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్లు దగ్గర SCADA సిస్టం M/s. ఎప్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించుట జరుగుచున్నది. వారి నిర్వహణ సంవత్సర

కాలపరిమితి ది.01.07.2021 నుండి 30-06-2022తో ముగియనున్నది. కావున సదరు SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

సదరు మంచి నీటి సరఫరాలో వాటరు SCADA సిస్టం మన రాష్ట్రము లోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా 2010 సంవత్సరము నుండి వాటర్ SCADA సిస్టం కొనసాగుచున్నది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్స్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా M/s. ఎప్లానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించబడుచున్న హెడ్ వాటర్ వర్క్స్ నందు గల నాలుగు ప్లాంట్స్ (5 యం.జి.డి., 8 యం.జి.డి 11 యం.జి.డి., మరియు 16 యం.జి.డి.,) మరియు 10 యం.జి.డి. ప్లాంటు రామలింగేశ్వర నగర్ మరియు 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్స్ దగ్గర మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 రిజర్వాయర్లునకు సంబంధించిన మంచి నీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచి నీరు వృధాను నివారించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా ఉపయోగపడుచున్నది. కావున వాటర్ SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవస్యకత వున్నది.

సదరు SCADA సిస్టం ను 12 నెలల కాలమునకు అనగా 01.07.2022 నుండి 30.06.2023 వరకు నిర్వహించుటకు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.61,56,000/-లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2022-2023 బడ్జెట్ వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన జనరల్ ఫండ్ నుండి చేపట్టుటకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

(ఆర్.సి.ఇ6-111246/2022)

5/426- సర్కిల్-1 పరిధిలో గల కుమ్మరిపాలెం సెంటర్ లో గల DSMC హై స్కూల్ భవనము (G+1) ను 1938 సం.లో నిర్మించియున్నారు. సదరు భవనముపై 2వ అంతస్తు వేయుటకు వీలుకానందున మరియు చిన్నపాటి వర్షము వచ్చినను వర్షపు నీరు తరగతి గదులలోకి వచ్చుచునందున సదరు పాత భవనమును తొలగించి అదే స్థానములో నూతన భవన నిర్మాణము (G+2) చేపట్టుటకు నాడు-నేడు గ్రాంటు నందు 234.00 లక్షలు మరియు 10 కాంపొనెంట్స్ నందు 81.00 లక్షలు మంజూరు అయి ఉన్నది.

నూతన భవనము నిర్మించుటకు గాను పాత భవనమును తొలగించవలసి యున్నది. కావున పాత భవనము (G+1) ను కూల్చివేసీ అందుగల మేటిరియల్ ను తీసుకుపోవుటకు గాను నగరపాలక సంస్థకు వాటి ఖరీదు చెల్లించుటకు, సీల్డు కోటేషన్ ద్వారా చేపట్టుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.E6-119909/2022)

6/427- విజయవాడ నగరపాలక సంస్థకు 15వ ఆర్ధిక సంఘం 2020-2021 సంవత్సరమునకు గాను కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగం వారి సర్క్యులర్ Roc.No. 4561427/2021/Q2-4, Dt.09.09.2021న 31 పనులకు గాను రూ.31,00,00,000.00 Annual Development Plans (ADPs) towards Improvement of Ambient Air Quality-for the year 2020-21 (1st Installment) గాను కేటాయించినారు.

తదుపరి విజయవాడ నగరపాలక సంస్థకు 15వ ఆర్థిక సంఘం 2020-2021 సంవత్సరమునకు గాను కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగం వారి సర్క్యులర్ Roc.No.4617740/RADP/2021/Q2-1, Dt.17.08.2021 Revised Annual Development plans (ADPs)-Improvement of Ambient Air Quality-for the year 2020-21 (1st Installment) ద్వారా 17 పనులకు గాను రూ.19,00,00,000/- గాను కేటాయించినారు. ఈ మంజూరు చేసిన పనులలో వరుస సంఖ్య 1 నందలి 4వ పనికి స్థానిక 43వ డివిజన్ లో K.T. రోడ్డు CVR Flyover నుండి Chittinagar Junction వరకు ఇరు ప్రక్కల Foot paths మరియు pavers వేయుటకు గాను 5 సార్లు టెండర్ పిలిచినను టెండర్స్ లో ఏవరు పాల్గో పాల్గొనలేదు. తదుపరి ది.22.11.2022న విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారి ఆధ్యర్యములో జరిగిన రివ్యూ మీటింగ్ నందు K.T. రోడ్డు ఫుట్ పాత్ పనికి బదులుగా Byepass రోడ్ నకు ఇరువైపుల Paver Blocks వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద ఉంచడమైనది.

రద్దు చేయవలసిన పని వివరములు:

| S.No. | Division No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|---|
| 1 | 45,46,47 | Providing Dust free road with end to end paving with footpaths and pavers to K.T. Road from CVR flyover to Chittinagar Junction in 46th and 47th divisions in Circle-1 area. | 300.00 |

రద్దు పరచవలసిన పని స్థానములో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఎంపిక చేసిన పని వివరములు:

| S.No. | Division No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|---|
| 1 | 43,44,45 | Providing end to end paver blocks for both sides to Byepass road from Sitara Junction to Gollapudi Y Junction in Circle-1 area. | 300.00 |

కావున ప్రో.నెం.4617740/RADP/2021/Q2-1, Dt.17.08.2021 నందలి 15వ ఆర్థిక సంఘం 2020-2021 సంవత్సరమునకు ఆమోదించిన వరుస సంఖ్య 1 నందలి 4వ పని K.T. రోడ్డును రద్దుపరచుచూ దాని స్థానములో పైన తెలిపిన గొల్లపూడి Byepass రోడ్ నకు ప్రతిపాదించన అంచనా రూ: 3,00,00,000/-లు నిధుల స్థానములో మంజూరు చేయుటకు ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిలు వారి అనుమతికి లోబడి ది.11.10.2022న గౌ.మేయరు గారు ముందస్తుగా అనుమతి ఇవ్వడమైనది. కావున సదరు చర్యను ర్యాటిఫై కొరకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(Rc.E6- 114149/2021)

7/428- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 37వ డివిజన్ నందు గల పులిపాటి వారి వీధి లోని పారిశుద్ధ్య శాఖ వారి పాడైపోయిన భవనం స్థానములో షాపింగ్ కాంప్లెక్స్ (G+1) బిల్డింగ్ నిర్మించుటకు గాను రూ.200.00 లక్షలు మంజూరు కాబడి మరియు టెండర్లు పిలవబడి పని మొదలు పెట్టుటకు గాను వర్క్ ఆర్డర్ ఇవ్వబడినది.

నూతన భవన నిర్మాణ స్థలములో పాత భవనమును తొలగించవలసి యున్నది. కావున పాత భవనమును కూల్చి వేసి అందు గల మేటీరియల్ ను తీసుకుపోవుటకు గాను నగరపాలక సంస్థకు వాటి ఖరీదు చెల్లించుటకు సీల్డ్ కొటేషన్ / ఓపెన్ ఆక్షన్ ద్వారా చేపట్టుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. కౌన్సిల్ వారి అనుమతికి లోబడి ముందుగా అనుమతించిన చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-123102/2022)

8/429- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 37వ డివిజన్ నందు గల పులిపాటి వారి వీధి మరియు రామ్ గోపాల్ వీధి జంక్షన్ రజకపేట స్కూల్ పాడైపోయిన షెడ్ స్థానములో షాపింగ్ కాంప్లెక్స్ మరియు లైబ్రరీ (G+2) బిల్డింగ్ నిర్మించిటకు గాను రూ.198.57 లక్షలు మంజూరు కాబడి మరియు టెండర్లు పిలవబడి పని మొదలు పెట్టుటకుగాను వర్క్ ఆర్డర్ ఇవ్వబడినది.

నూతన భవన నిర్మాణ స్థలములో పాత షెడ్స్ ను తొలగించవలసి యున్నది. కావున పాత షెడ్స్ ను కూల్చి వేసి అందు గల మెటీరియల్ ను తీసుకుపోవుటకు గాను నగరపాలక సంస్థకు వాటి ఖరీదు చెల్లించుటకు, సీల్డ్ కొటేషన్ / ఓపెన్ ఆక్షన్ ద్వారా చేపట్టుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది మరియు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి ముందుగా తీసుకున్న చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-123103/2022)

9/430- శ్రీ ఎమ్. మనోహర్ రెడ్డి, అడ్వకేట్ ను విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కేసులపై హైకోర్టు నందు వాదించుటకు గాను మునిసిపల్ స్టాండింగ్ కౌన్సెల్ గా మూడు (3) సంవత్సరములు కాలమునకు నియమించుచు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జీ.ఓ.ఆర్.టి. నెం.201 లా (జి) డిపార్టుమెంటు, తేది.02.08.2019లను రికార్డు చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.20, తేది.11.09.2019 ను చదవడమైనది. సదరు తీర్మానము ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ మునిసిపల్ స్టాండింగ్ కౌన్సెల్ గా తేది.18.08.2019 ఛార్జ్ తీసుకొని నాటి నుండి తేది.17.08.2022 నాటికి మూడు (3) సంవత్సరములు పదవీ కాలము పూర్తయినది.

శ్రీ ఎమ్. మనోహర్ రెడ్డి, అడ్వకేట్ గారిని ఆంధ్ర రీజనల్ లోని మునిసిపాలిటీస్ మరియు మునిసిపల్ కార్పోరేషన్ లకు (నెల్లూరు మరియు విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్ మినహా) స్టాండింగ్ కౌన్సెల్ గా వారి పదవీ కాలమును మరో మూడు (3) సంవత్సరములు పొడిగించుచు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జీ.ఓ.ఆర్.టి. నెం.234 లా (జి) డిపార్టుమెంటు తేది.09.09.2022న ఉత్తర్వులు జారీ చేసినారు.

మునిసిపల్ స్టాండింగ్ కౌన్సెల్ గా మునుపటి పదవీకాలము ముగిసిన తేది.05.08.2022 నుండి మూడు (3) సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దుపరచుట ఏది ముందు అయితే అప్పటివరకు నియమించినారు.

జీ.ఓ.ఆర్.టి. నెం.234 లా (జి) డిపార్టుమెంటు, తేది.09.09.2022న గల ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(ఆర్ సి. ఎల్3. 100011/2018)

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

10/431- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్థలాలలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లకు పార్కింగ్ స్థలాలు కేటాయించకుండా నిర్మించుట వలన పార్కింగ్ సమస్యలు ఉత్పన్నమవుచున్నవి. పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి మనమే ఆదర్శంగా ఉండవలసి ఉన్నది.

కావున, నగరపాలక సంస్థ ద్వారా నిర్మించబడు షాపింగ్ కాంప్లెక్స్ లకు గ్రౌండ్ ఫ్లోర్ నందు తప్పనిసరిగా పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తూ నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

11/432- విజయవాడ వన్ టౌన్ నుండి కేదారేశ్వర పేటకు వెళ్ళు మార్గంలో ప్రైజర్ పేట రైల్వే ట్రాక్ లపై ఉన్న ఎర్రకట్ట వంతెన బ్రిడ్జి నిర్మించి దీర్ఘకాలం అవుటవలన శిధిలావస్థకు చేరింది, ప్రమాదకరంగా ఉన్నది. కావున ఎర్రకట్ట వంతెన బ్రిడ్జికి తగిన పూర్తి స్థాయి మరమత్తులు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

12/433- విజయవాడ నగర ప్రజలకు ఉపయోగపడు విధముగా నగరపాలక సంస్థ ఏర్పాటు చేయుచున్న Eat Streets మరియు నైట్ ఫుడ్ కోర్టుల నందు షాపుల కేటాయింపులు అర్హులైన నిజమైన లబ్దిదారులకు కేటాయించునపుడు అవినీతి రహితంగాను, పారదర్శకంగాను లబ్దిదారులను గుర్తించి కేటాయించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

13/434- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వెహికల్ డిపో నందు డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్ కార్మిక సిబ్బంది అధిక సంఖ్యలో వున్నారు. అవసరానికి సరిపడు విధంగా మరుగుదొడ్లు లేకపోవడం వలన వారు తీవ్ర అసౌకర్యమునకు, ఇబ్బందులకు గురి అవుచున్నారు.

కావున వెహికల్ డిపో నందు అవసరానికి సరిపడు విధంగా మరుగుదొడ్లు నిర్మించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

14/435- 43వ డివిజన్ పరిధిలో గల ఎకలవ్యనగర్, ప్రజాశక్తినగర్ లలో నివసిస్తున్న ప్రజలకు జగనన్న ఇళ్ళ పట్టాలు ఇవ్వటము జరిగింది.

అక్కడ నివసిస్తున్న ప్రజలు House tax, Water tax, Electricity bill పేరు మార్చుకొనుటకు అవకాశము కల్పించగలరు.

15/436- 43వ డివిజన్ లో పందుల సంచారము ఎక్కువగా ఉండటము వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అగుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళటము జరిగింది.

ఇప్పటికైనా ఈ విషయము గురించి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

16/437- నగరంలో అల్పాదాయం కలిగిన నిరుపేదలకు ఆర్థిక చేయూత కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సామాజిక పింఛన్లు మంజూరు చేయబడి ఆర్ధిక వెసులుబాటు కల్పించబడుచున్నది. నగరంలో పింఛన్లు మంజూరు చేయుటకు అర్హతలు ప్రామాణికంగా లబ్దిదారులను గుర్తించబడి సామాజిక పింఛన్లు కొంతకాలం చెల్లించబడిన తరువాత అర్ధాంతరంగా సామాజిక పింఛన్లు నిలుపుదల చేసి రద్దుపరచడం

వలన వృద్ధ్యాప్యంలో ఉన్న లబ్దిదారులు మానసిక క్షోభకు గురి అవుచున్నారు. అర్హులైన లబ్దిదారులకు కొందరి పింఛన్లు కూడా నిలుపుదల చేయడం వంటి పొరపాట్లు కూడా జరుగుచున్నవి.

కావున నగరంలో అర్ధంతరంగా నిలుపుదల చేయబడిన సామాజిక పింఛను లబ్దిదారులలో అర్హులైన లబ్దిదారులందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

17/438- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరు చేయబడుచున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయు సందర్భములలో ప్రజల చేత ఎన్నిక కాబడిన స్థానిక ప్రజా ప్రతినిధులకు స్థానం కల్పించకుండా ప్రజల చేత నిరాదరణకు గురి అయిన రాజకీయ పార్టీల నాయకులు అనుచిత జోక్యం కల్పించుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ మూల సూత్రాలకు వ్యతిరేకంగా జరుగుచున్నది. మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన ప్రోటోకాల్ నిబంధనలకు విరుద్ధంగాను ప్రజల చేత ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిదులకు అవమానకరంగా నిర్వహించబడుచున్నట్లు రుజువగుచున్నది. దీనిపై నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులకు ఉన్న గౌరవం కాపాడాలని, ప్రోటోకాల్ నిబంధనలు తప్పక పాటించాలని రాజకీయ పార్టీ నాయకులు అనుచితంగా వ్యవహరించడానికి అవకాశం కల్పించబడిన ఉద్యోగ సిబ్బందిపై తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

18/439- విజయవాడ నగరంలో గృహ వినియోగ నీటి కుళాయి కనెక్షన్లకి నీటి మీటర్లు ఏర్పాటు చేసి వాటర్ వినియోగ ఛార్జీలు వసూలు చేయుటకు చేపట్టిన చర్యలు వెంటనే రద్దు పరచుటకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

19/440- విజయవాడ నగర వ్యాప్తంగా ఈ మధ్యకాలంలో పెన్షన్స్ తొలగించటానికి నోటీసులు జారీ చేసినారు. షుమారు 4 వేల పైన విడో, ఒంటరి మహిళ, వృద్దాప్య పెన్షన్స్ మరియు వికలాంగుల పెన్షన్లు తొలగించినారు. కావున అర్హులైన ప్రతివారికి తిరిగి వారి పెన్షన్లు పునరుద్దరించవలసినదిగా చర్యలు తీసుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపవలసినదిగా కోరుచున్నాను.

20/441- ప్రతి నెల 1వ తారీఖున ఇచ్చే వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగుల పెన్షన్ల లో వాలంటీరుతో పాటు ఒక రోజు అయినా కనీసం కార్పోరేటర్ చేతుల మీదుగా పంచే విధంగా ప్రజలలో కార్పోరేటర్లను భాగస్వామ్యం చేయుటకు తగు చర్యలు తీసుకునే విధంగా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

21/442- విజయవాడ నగర పరిసర ప్రాంతములలో స్కూల్స్ మరియు కాలేజీ వున్నటువంటి మార్గములో విద్యార్థులు విద్య సంస్థలకు వెళ్ళునపుడు ట్రాఫిక్ జామ్ అవుచున్నది.

సదరు మార్గములో వెళ్ళుచున్న ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుచున్నారు, యాక్సిడెంట్స్ కూడా అవుచున్నవి.

కావున సదరు సంస్థ యజమానులు విద్యార్థులు వచ్చునపుడు, వెళ్ళునపుడు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

22/443- నగరంలో టిడ్కో ఇంటిని కేటాయించుటకు బ్యాంకు ఋణాలు అటాచ్మెంట్ చేసిన లబ్దిదారులకు టిడ్కో ఇల్లు వారి నివాస యోగ్యంగా వెంటనే అప్పగించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

23/444- విజయవాడ నగరంలో నివాస ఇల్లు రిజిస్ట్రేషన్ జరగకుండా వున్న నివాస స్థలాలు ఆయా నివాసస్తులకి వెంటనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

24/445- విజయవాడ నగరంలో నివాస గృహం లేని లబ్దిదారులకి నివాస గృహం కేటాయించుటకు టిడ్కో ఇల్లుకి బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లబ్దిదారుని వాటా చెల్లించిన వారికి నగరపాలక సంస్థ ద్వారా ఇల్లు నిర్మాణం త్వరగా పూర్తి చేసి లబ్దిదారునికి వెంటనే కేటాయించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

25/446- విజయవాడ నగరంలో నివాస గృహాలు లేనివారికి నివాస గృహాలు కేటాయించుటకు నిర్మించబడిన టిడ్కో ఇళ్ళు సదుపాయాలు నిర్మించిన ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, వాటర్, లైటింగ్ వంటి మౌళిక సదుపాయాల వంటి అభివృద్ధి కల్పనకు తగు చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/447- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఉద్యోగ, కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో యాక్సిడెంట్స్, ఇతర ప్రమాదాలు జరిగి మరణించడం లేక తీవ్ర గాయాలకు గురి అవుచున్నారు. మరణించిన కార్మికునికి ప్రమాద భీమా ద్వారా ఆ కుటుంబానికి రూ.20 లక్షల రూపాయలు ఎక్స్-గ్రేషియా చెల్లించబడునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/448- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పని చేయుచున్న ఆప్కాస్, డ్వాక్వా, సి.ఎమ్.ఇ.పై హెల్త్ కార్మికులకు గత సంవత్సరం కాలంలో పెండింగ్ ఉన్న హెల్త్ అలవెన్సు 2 నెలల వేతనం బకాయిలు వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

28/449- విజయవాడ నగరంలో నిర్మించిన అనధికార భవనాలు, నిర్మాణాలు రెగ్యులరైజ్ చేయుటకు అవసరమైన బిల్డింగ్ పీనలైజ్డు స్కీమ్ (BPS) విధానమును అమలు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

29/450- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగ కార్మికులు అవుట్ డోర్ నందు పని చేయుచున్న వారి అటెండెన్స్ ను వారు విధులు నిర్వహిస్తున్న పని ప్రదేశాలలోనే ఫేస్ రికగ్నైజ్డు అటెండెన్స్ (FRS) ను స్వీకరించునట్లు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

30/451- విజయవాడ నగర విస్తీర్ణము మరియు నగర జనాభా విపరీతంగా పెరిగినారు. నగరపాలక సంస్థ నందు పని చేయుచున్న ఉద్యోగ, కార్మికులు వయో పరిమితి కారణంగా ఉద్యోగ పదవీ విరమణ పొందుచున్నారు. వారి స్థానంలో ఉద్యోగ నియామకాలు జరగకపోవడం వలన విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగ కార్మికులు పని వత్తిడికి గురి అవుతూ వివిధ అనారోగ్య సమస్యలతో శెలవులు పెట్టుచున్నారు.

కావున విజయవాడ నగర విస్తీర్ణం & జనాభా పెరుగుదలకు అనుగుణంగా విధులు నిర్వహణకు అవసరమైన ఉద్యోగ కార్మికులను అదనంగా నియమించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

31/452- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఆప్కాస్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి ప్రతి నెల ప్రతి ఆదివారం పూర్తి శెలవు మంజూరు చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

32/453- విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ రోడ్డు ఉపరితలానికి క్రింద లోతుగా ఉండుట వలన ద్విచక్ర వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురి అవుచున్నారు.

కావున నగరంలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పై సమగ్ర సర్వే నిర్వహించి రోడ్డు ఉపరితలానికి క్రిందుగా లోతున ఉన్న మ్యాన్ హోల్స్ వెంటనే రోడ్డు మట్టానికి రైజింగ్ చేయుటకు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

33/454- వాంబే కాలనీ 60వ డివిజన్ 'D' బ్లాక్ కళ్యాణమండపం మెయిన్టెనెన్సు లేక, వాచ్ మాన్ లేక స్థానిక ప్రజలకు ఏదైనా ఫంక్షన్ చేసుకొనుటకు ఇబ్బందికరంగా ఉన్నది మరియు కొంతమంది ఆకతాయిలు కళ్యాణమండపంలో రాత్రిపూట సీలింగ్ ఫాన్స్, లైట్స్ దొంగిలించటం మరియు గంజాయి బ్యాచ్ కళ్యాణమండపంలో అసాంఘిక కార్యక్రమాలు చేయటం జరుగుచున్నది. కావున కళ్యాణమండపం ఓపెన్ టెండర్ పెట్టి ప్రైవేట్ లీజ్ కి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

34/455- విజయవాడ నగరంలో K.L.Rao హెడ్ వాటర్ వర్క్స్ నుండి మరియు వివిధ బోరు బావుల ద్వారా రిజర్వాయర్లలో నీరు నింపి నగర ప్రజలకు మంచినీరు సరఫరా జరుగుతుంది కానీ వివిధ డివిజన్ లలో వున్న అన్ని రిజర్వాయర్లను కాలపరిమితి లోగా శుభ్రం చేయకపోవడం వలన ఫంగస్, నాచు తదితర మలినములతో కూడిన మురికినీరు సరఫరా జరుగుచున్నది. కావున, తక్షణమే అన్ని రిజర్వాయర్లను ఏకకాలంలో శుభ్రపరచి ప్రజలకు రక్షితమైన మంచినీరు అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/456- విజయవాడ నగరంలో 64 డివిజన్ లకు సంబంధించి పింఛన్లు పొందుతున్న (వృద్దాప్య, వితంతు, దివ్యాంగులు) మొదలగు పింఛనుదారులకు సంబంధించి షుమారు 4,600 పై చిలుకు పింఛన్లను వివిధ కారణాలతో సాకుగా చూపి తొలగించుట జరిగినది. వారు గత 30 సం.ల నుండి కూడా పింఛన్లు పొందుతున్నారు. వారంతా నిరుపేదలు, మధ్యతరగతి, బడుగు జీవులు. విజయవాడ నగరంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా లక్షలాది పింఛన్లను తొలగించటం జరిగినది.

గత 30 ఏళ్లుగా పించన్లను పొందుతున్న వారి పట్ల కరుణతో, ముఖ్యంగా దివ్యాంగుల పట్ల నిబంధనలను సడలించి పించన్లను పునఃరుద్దరించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

36/457- తొలగించిన పెన్షన్లను పునఃరుద్దరించాలని ప్రతిసారీ వృద్ధులను, ఇతరత్రా పెన్షన్ దారులను భయాందోళనలకు గురి చేయకుండా తొలగింపు కార్యక్రమ్మాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని తీర్మానించవలసినదిగా కోరుచున్నాను.

37/458- పారిశుద్ధ్య కార్మికులకు F.R.S కార్యక్రమాన్ని ఆపు చేయవలసినదిగా కోరుచూ తీర్మానించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

38/459- 18వ డివిజన్ లో అభివృద్ధిలో భాగంగా 50% మంచినీటి పైపు లైన్స్ పనులు పూర్తి చేసి యున్నారు. మిగిలిన సగ భాగం పనులు వెంటనే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/460- 18వ డివిజన్ లో అభివృద్ధిలో భాగంగా 50% అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్లు వేయుట జరిగినది. మిగిలిన పనులు కూడా వెంటనే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

40/461- విజయవాడ నగరానికి ప్రసిద్దిగా ఉన్న బస్టాండ్, శ్రీ కనక దుర్గ దేవస్థానం, విజయవాడ రైల్వే జోన్ గా ఉన్న రైల్వే స్టేషన్ వంటి ప్రసిద్ధి ప్రాంతాలు విజయవాడ నగరానికి వచ్చు ఇతర ప్రాంత యాత్రికులు సందర్శన కొరకు వెళ్ళుటకు నగరంలో వివిధ ప్రాంతాలలో ఆయా దిక్కులు తెలియజేస్తూ పెద్ద పెద్ద హోర్డింగ్ బోర్డులు ప్రధానమైన రహదార్లు వద్ద వెంటనే ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

## ప్రత్యేక కమిటీల నుండి వచ్చిన ప్రతిపాదనలు

**విద్యా, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ:**

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను విద్యా, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.10, తేది.25-11-2022 నందు స్కూల్స్ అప్ గ్రేడేషన్ ప్రపోజల్స్ సిద్ధం చేసి ప్రభుత్వము వారికి పంపవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారిని కోరుతూ తీర్మానించడమైనది:**

41/462- ఏ.పి.ఐ.ఐ.సి కాలనీలో గల రేగుల అనురాధ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ నందు ప్రస్తుతం 1 నుండి 5వ తరగతి వరకు నిర్వహించుచున్నారు. స్థానిక స్కూల్ పిల్లలు దగ్గరలో అప్పర్ ప్రైమరీ స్కూల్ లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారు. కావున, రేగుల అనురాధ మునిసిపల్ స్కూల్ ను అప్పర్ ప్రైమరీ స్కూల్ గా మార్చాలని కోరుతున్నాను.

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను విద్యా, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.11, తేది.25-11-2022 నందు స్కూల్స్ అప్ గ్రేడేషన్ ప్రపోజల్స్ సిద్ధం చేసి ప్రభుత్వము వారికి పంపవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారిని కోరుతూ తీర్మానించడమైనది:**

42/463- 62వ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి Ch.S.P.R.M.C. Elementary School, Prakash Nagar (N) పాఠశాలలోని విద్యార్థుల మొత్తం సంఖ్య 225. ఈ పాఠశాలలోని విద్యార్థులు 5వ తరగతి పూర్తి చేసుకుని హై స్కూల్ వెళ్ళుటకు 2 కి.మీ. దూరం నడువవలసియున్నందున మరియు ఈ పాఠశాలలోని విద్యార్థులకు తగినన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు మరియు ఇక్కడి ప్రాంతవాసులు ఈ పాఠశాలను అప్ గ్రేడేషన్ (అనగా 6, 7 తరగతులు) చేయవలసిందిగా కోరుతున్నారు.

కావున, ఈపాఠశాలను అప్ గ్రేడేషన్ చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను విద్యా, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.12, తేది.25-11-2022 నందు VMC స్కూళ్ళ యందు ఈ విద్యా సంవత్సరమునకు విద్యా వాలంటీర్లను నియమించుట జరిగినది. గతంలో VMC నుండి DMA కు సరెండర్ చేసిన విద్యా విభాగంలోని కొన్ని పోస్టులను మరల VMC కి మంజూరు చేయుటకు తగు తీర్మానము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ తీర్మానించడమైనది:**

43/464- నగరపాలక సంస్థ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండుట వలన బోధన కుంటుపడకుండా గత సంవత్సరము మాదిరిగా విద్యా వాలంటీర్లను (Volunteers) ఈ సంవత్సరము కూడా కొనసాగించాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను విద్యా, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.13, తేది.25-11-2022 నందు ప్రతిపాదనను ఆమోదిస్తూ, అన్ని VMC స్కూళ్ళ లోనూ ఈ నియమావళిని అమలు జరుపుటకు ఆదేశములు జారీ చేయుటకు విద్యా విభాగము వారిని ఆదేశించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ తీర్మానించడమైనది:**

44/465- ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు దేశంలోనే ఎక్కడాలేని విధంగా విద్యకు పెద్ద పీట వేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో మన నగరపాలక సంస్థ పరిధిలో వున్న స్కూల్స్ నందు ఎంతో మంది విద్యార్ధినీ / విద్యార్థులు చేరుతున్నారు. అలాగే అమ్మఒడి పథకం ద్వారా స్కూల్ బుక్స్, అలాగే బ్యాగ్స్ వారికి అందించి అలాగే వారికి నాణ్యమైన ఆహారాన్ని అందజేయుచున్నారు. అలాగే విద్యార్థినీ / విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యం. వాటిని దృష్టిలో వుంచుకొని మన నగరపాలక సంస్థ పరిధిలోని స్కూల్స్ నందు కొన్ని నియమాలను ప్రవేశపెట్టాలని ఈ క్రింది విధముగా సూచనలు చేస్తున్నాను:

1. విద్యార్థినీ, విద్యార్థులు చక్కటి క్రాఫ్ చేయించుకోవాలి, అలాగే వారి ఇష్టానుసారంగా క్రాఫ్ చేయించుకొని స్కూల్ కు రాకూడదు.
2. ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు తప్పక స్కూల్ యూనిఫారం మరియు షూస్ ధరించి రావలెను.
3. స్కూల్ టైమింగ్స్ లో ఆడ పిల్లలకు, మగ పిల్లలకు అర గంట తేడా వుండేలా చూడాలి.

4. స్కూల్ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రమైన తిను బండారాలు, సిగరెట్లు, గుట్కాల అమ్మకాలను నిషేధించాలి.
5. ఏ స్కూల్ పిల్లలు అయినా యూనిఫాంతో స్కూల్ టైమ్ లో రోడ్ల మీద కనబడితే ట్రాఫిక్ పోలీస్ గానీ, స్కూల్ హెచ్.యం. గారికి గానీ తెలియపరిచే విధంగా సూచిక ఏర్పాటు చేయాలి.
6. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు సామాజిక సేవను వారంలో ఒక క్లాసుగా పెట్టి వారికి అవగాహన కల్పించాలి. ప్రతి వారం స్కూల్ విద్యార్థులకు మోరల్ క్లాసులు పెట్టాలి. అలాగే కెరియర్ గైడెన్స్ మీద చిల్డ్రన్ కెరియర్ గైడెన్స్ కమిటీ ఏర్పాటు చెయ్యాలి మరియు ప్రముఖులచే వారికి కెరియర్ గైడెన్స్ మీద నిపుణులతో విద్యార్థులకు అవగాహన కల్పించాలి.
7. స్కూల్ టైమింగ్స్ లో స్కూల్ యూనిఫాంతో గానీ, బుక్స్ తో పాటుగా వున్నప్పుడు గానీ షాపింగ్ మాల్స్ లో గానీ, సినిమా హాల్స్ లో కానీ కనబడితే టోల్ ఫ్రీ నెంబర్ యిచ్చి ఫిర్యాదు చేసే విధంగా ప్రజలకు అవగాహన చర్యలు తీసుకోవాలి.
8. అసాంఘికశక్తులు కొంత మంది పిల్లలను టార్గెట్ చేసి వారిని చెడు వ్యసనాలకు బానిసలను చేస్తున్నారు. కావున, పోలీస్ డిపార్టుమెంటు వారిని కలసి స్కూల్ దగ్గర తప్పనిసరిగా స్కూల్ ప్రారంభం మరియు ముగింపు సమయాలలో పోలీస్ బీట్ ని పెట్టాలి.
9. పిల్లలలో దేశభక్తి పెంపొందించేలా పెద్దలను, మహిళలను గౌరవించేలా మోరల్ క్లాసులు పెట్టాలి.
10. రెగ్యులర్ గా పేరెంట్స్ మీటింగ్స్ ప్రతి రెండు నెలలకు తప్పనిసరిగా పెట్టాలి.

విద్యార్థినీ, విద్యార్థులను ప్రతి పౌరుడు తమ కుటుంబ సభ్యులుగా భావించి వారిని చక్కటి క్రమశిక్షణతో ఉండేటట్లు సమాజం కూడా భాద్యత తీసుకునేలా చక్కటి సందేశాలతో కూడిన నాటికలను వీడియోల ద్వారా ప్రసారం చేసి విద్యార్థులను చైతన్య పరచాలి.

చిల్డ్రన్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి డివిజన్ కార్పోరేటర్ ని ఈ కార్యక్రమములో ఇన్వాల్వ్ చేసి వారు డివిజన్ లోని స్కూల్ నిర్వహణ చూడాలి.

ఇటువంటి నిర్మాణాత్మకమైన సూచనలు పరిగణనలోకి తీసుకొని మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆశయం విద్యార్థులకు పెద్ద పీటవేసి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు నిర్మించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకొని మనమందరం కృషి చేయాలనీ దీనిని మన కార్పోరేషన్ మొట్టమొదటిసారిగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ:**

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.8, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

45/466- స్థానిక దుర్గాపురం, కొత్త వంతెన జంక్షన్, సాంబమూర్తి రోడ్ నందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహము 27వ డివిజన్ నందు ఉండటం మా అదృష్టం. మరణం లేని యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి ఉత్సవములకు నగరంలోని ప్రముఖులు ప్రతి సంవత్సరం పూలదండలతో సత్కరించడానికి వస్తూ ఉంటారు.

కానీ విగ్రహము సమీపములో ఏవిధమైన సముచితమైన ఆధునిక ఏర్పాట్లు చేయలేదు. కావున విగ్రహము చుట్టూ ఫెన్సింగ్, వాటర్ ఫౌంటెన్, గార్డెనింగ్ మరియు పూలదండలు వేయుటకు అనువుగా మెట్లు నిర్మాణం కొరకు ప్రతిపాదించుచున్నాను.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.44, తేది: 24-05-2022 నందు లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది).

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.9, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

46/467- 23వ డివిజన్ లో చాలా చోట్ల వీధి దీపాలు పనిచేయక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. ఈ ఏరియా కమర్షియల్ ప్రాంతము. కావున, దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం వున్నది. కావున, డివిజన్ మొత్తం ఒక రోజు వెరిఫికేషన్ చేసి ఏ ఏ వీధులలో పాత లైట్స్ వెలగటం లేదో, ఎక్కడ క్రొత్త దీపాలు ఏర్పాటు చేయాలో పర్యవేక్షించవలసినదిగా కోరుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.10, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

47/468- 45వ డివిజన్ నందు గల లక్ష్మీనగర్ నందు వీధి లైట్లు లేనందువలన అక్కడ నివసిస్తున్న స్థానికులు ముఖ్యముగా ఆడవారు మరియు పిల్లలు, అక్కడ చేరుచున్న గంజాయి బ్యాచ్ వలన మరియు దొంగల వలన భయభ్రాంతులు అగుచున్నారు. కావున అక్కడ కొత్త స్థంభాలు ఏర్పాటుచేసి అలాగే కావలసిన చోట వీధి లైట్స్ ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు ఏ విధముగానూ యిబ్బంది లేకుండా చూడగలరు.

అదే విధముగా బృందావన్ కాలనీ నందు వీధి లైట్లు లేనందున ప్రజలకు యిబ్బంది కలుగుచున్నది. అదే విధముగా ప్రక్కన కటేళా ఉన్నందున చుట్టుప్రక్కల ప్రజలకు గంజాయి మరియు అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్నందున ప్రజలు యిబ్బందిపడుచున్నారు. కావున, దీనిపై బృందావన్ కాలనీ వారికి వీధి లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు యిబ్బంది లేకుండా చూడగలరు.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.11, తేది.15-11-2022 నందు ఆఫీసు వారిని పర్యవేక్షణ చేసి తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

48/469- వాంబే కాలనీ 60వ డివిజన్ లో రైల్వే ట్రాక్ రోడ్డు నందు నూతనంగా కొన్ని కరెంటు స్థంబాలు వేసి లైట్లు అమర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.12, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

49/470- 45వ డివిజన్ లోలక్ష్మీనగర్ నందు కొత్తగా 20 ఎలక్ట్రికల్ పోల్స్ వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.13, తేది.15-11-2022 నందు పర్యవేక్షణ చేసి తగు చర్యలు తీసుకొనవలసినదిగా EE-2 గారిని ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారిముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

50/471- 62వ డివిజన్ లోని పాయకాపురం పెట్రోల్ బంకు వెనుక రోడ్డులో గల పార్కు ఖాళీగా ఉండుట వలన చెత్తా చెదారం దానిలోనే వేస్తున్నారు. దానిని వాకింగ్ ట్రాక్ తో మరియు మొక్కలు, చిన్న పిల్లల ఆట వస్తువులతో అభివృద్ధిపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.14, తేది.15-11-2022 నందు భవానీపురం నందు ఉన్న విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలము నందు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయుటకు సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు చర్యలు తీసుకొనవలసిదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

51/472- విజయవాడ నగరంలోని ప్రతి డివిజన్ లో నగరపాలక సంస్థకు చెందిన కామన్ స్థలం గానీ, పార్కునకు కేటాయించబడిన స్థలం గానీ కనీసం 2 సెంట్లు (100 గజాలు) స్థలంలో వ్యాయామం నిర్వహణలో అవుట్ డోర్ వ్యాయామ పరికరాలుగా ఉపయోగపడు 10 రకాల వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.
(ఉదా.:- గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అవుట్ డోర్ వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేసినారు. వాటిని నగర ప్రజలు వినియోగిస్తున్నందున, వారు నగర ప్రజల మన్ననలు పొందుచున్నారు. కావున, గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన కృషిని అవసరమైతే పరిశీలించి రిపోర్ట్ సేకరించవలసినదిగా కోరుచున్నాను.)

**శ్రీమతి జి. సుభాషిణి, కో-ఆప్షన్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.15, తేది.15-11-2022 నందు రాబోవు వేసవి కాలములో 32వ డివిజన్ లోని అల్లూరి సీతారామరాజు పార్కును పూర్తి స్థాయిలో శుభ్రము చేసి పార్కును అభివృద్ధి చేయవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

52/473- 32వ డివిజన్ నందు గల అల్లూరి సీతారామ రాజు పార్కు ఏ ఉపయోగం లేకుండా దానిలోని చెట్లు విరిగి కాలువలో పడి దుర్వాసన వస్తున్నది. దానిని శుభ్రం చేసి పిల్లలకు పార్కు మరియు పెద్దలకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.16, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, అధికారులు తగు చర్యలు తీసుకొనవలసిదిగా ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

53/474- 3వ డివిజన్ ప్రాంతములోని కామినేని నగర్ మెయిన్ రోడ్డులో వున్న "కామన్ సైట్" ను పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా కోరుతున్నాను. కామినేనినగర్ నందు పార్కు లేకపోవడంతో పిల్లలు మరియు పెద్దలకు వాకింగ్ ట్రాక్ మరియు ప్లేయింగ్ ఐటమ్స్ లేవని నా దృష్టికి తీసుకొనిరావడం జరిగినది. కావున, ఆ "కామన్ సైట్" ను పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి టి. జమల పూర్ణమ్మ, కో-ఆప్షన్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.17, తేది.15-11-2022 నందు ఆఫీస్ వారిని తగు చర్యలు తీసుకొనవలసిదిగా ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

54/475- విజయవాడ నగరపాలక సంస్థ విద్యాధరపురం (46వ డివిజన్) చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ వంతెన క్రింద వున్న శ్రీకృష్ణ నగర్ (చల్లా వెంకయ్య వీధి) డోర్ నెం.5-6-112 సి (లీ గ్రాండ్ లాడ్జి) వద్ద నుండి డోర్ నెం.4-4-1/9ఎ ఇంటి వరకు షుమారు 30 వరకు ఎలక్ట్రికల్ పోల్స్ వేసి, అన్ని ఇండ్ల (ప్లాట్లు) కు కరెంటు కనెక్షన్స్ వున్నవి. కానీ, ఈ ఎలక్ట్రికల్ పోల్స్ నకు వీధి లైట్స్ ఏర్పాటు చేయలేదు. దశాబ్ద కాలము దాటినా ఇక్కడ నివాసితులు చీకటిపడితే ఇంటిలో నుండి బయటకు, బయట నుండి ఇంటికి వెళ్ళటానికి భయభ్రాంతులవుతూ వున్నారు. ఈ ఏరియాలో చిన్న చిన్న ఇండస్ట్రీస్ కూడా వున్నవి. ఇంకా అభివృద్ధి చెందాలంటే రాత్రులు చీకటిమయముగా వుండే ఈ ప్రాంతములో సిద్ధముగా వున్న ఎలక్ట్రికల్ పోల్స్ నకు వీధి లైట్లు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.18, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిలు వారి ముందు ఉంచుటకు తీర్మానించడమైనది:**

55/476- 38వ డివిజన్ కొండ ప్రాంతము నందు చాలా వీధుల్లో సింగిల్ లైట్స్ వున్నవి. వాటివలన కాంతి రావడం లేదు. దయచేసి డబల్ లైట్స్ వేయవలసినదిగా మరియు కొన్ని చోట్ల వీధి దీపాలు కొత్తగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వవార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.19, తేది.15-11-2022 నందు పార్కు కమిటీ ద్వారా 60 : 40 నిష్పత్తిలో వేతన చెల్లింపుపై వాచ్ మాన్ ను నియమించుటకు తగుచర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీస్ వారిని ఆదేశించుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

56/477- 34వ డివిజన్ నందు గల వై.యస్.ఆర్. పార్కు నకు వాచ్ మాన్ ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వవార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.20, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిలు వారి ముందు ఉంచుటకు తీర్మానించడమైనది:**

57/478- 4వ డివిజన్ నందు గల పార్కులలో లైటింగ్ ఏర్పాటు చేసి వాచ్ మన్లను నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.22, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిలు వారి ముందు ఉంచుటకు తీర్మానించడమైనది:**

58/479- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నగర ప్రజలకు వినోదం, ఆహ్లాదం పరచుటకు రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ పార్కు సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడినది.

కోవిడ్-19 వ్యాప్తి చెందినప్పటి నుండి గడచిన 2 ½ సంవత్సరముల కాలములో రాజీవ్ గాంధీ పార్కు నందు 2 కోట్ల రూపాయల పైబడి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినారు. కానీ అభివృద్ధి పనులు వేగవంతముగా జరుగకపోవడం వలన పార్కులోనికి సందర్శకులకు ప్రవేశం కల్పించబడలేదు.

దసరా ఉత్సవముల ప్రారంభమునకు ముందుగా విజయవాడ దసరా ఉత్సవములకు వచ్చు భక్తులకు మరియు నగర ప్రజలకు వినోదం, ఆహ్లాదం పెంపొందించుటకు రాజీవ్ గాంధీ వి.యం.సి. పార్కును వెంటనే ప్రారంభించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ మహాదేవు అప్పాజీ రావు, 53వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.23, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిలు వారి ముందు ఉంచుటకు తీర్మానించడమైనది:**

59/480- విజయవాడ నగరంలో వీధి లైట్ల ఎలక్ట్రికల్ స్తంభాలకు ప్రతి ఒక్క దానికి నెంబర్ వుండే విధముగా తగు చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.24, తేది.15-11-2022 నందు EE-2 గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించుటకుగాను కౌన్సిలు వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

60/481- NSC బోస్ నగర్ నందు యస్.సి. కాలనీ లోని పార్కునకు ప్రహరీ గోడలు పడిపోవడం జరిగినది. కావున, పార్కునకు ఇరువైపులా ప్రహరీ గోడలను నిర్మించి మరియు పార్కులో చిన్న పిల్లలు ఆడుకొను విధంగా ఆట పరికరాలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వవార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.25, తేది.15-11-2022 నందు EE-3 గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించుటకుగాను కౌన్సిలు వారి ముందు ఉంచుతూ తీర్మానించడమైనది:**

61/482- ఆచార్య రంగా నగర్ పార్కు (Municipal Employees' Colony) కు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.26, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిలు వారి ముందు ఉంచుటకు తీర్మానించడమైనది:**

62/483- విజయవాడ నగరం లోని అన్ని డివిజన్ లలో వీధి లైట్లు లేని కారణంగా చీకటిగా ఉన్న ప్రాంతాలలో వీధి స్తంభాలు + లైట్లు కొత్తగా ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.28, తేది.15-11-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిలు వారి ముందు ఉంచుటకు తీర్మానించడమైనది:**

63/484- విజయవాడ గాంధీనగర్ లో V.I.లెనిన్ గారి విగ్రహం వద్ద పార్కు స్థలంలో ఎర్రమట్టి ఫిల్లింగ్ చేసి అందమైన మొక్కలతో పార్కుగా అభివృద్ధి చేయాలని మరియు చుట్టూ నిర్మించిన కాంపౌండ్ వాల్ కి చుట్టూ ఐరన్ గ్రిల్ మెయిన్ గేటు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ:**

**శ్రీమతి కొండాయగుంటమల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.97, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

64/485- 27వ డివిజన్ నందు స్వర్గీయ శ్రీ దోనేపూడి శివరామకృష్ణ గారి పేరును స్థానిక ప్రజల అభ్యర్ధన మేరకు బావాజీపేట 3వ లైన్ కు శ్రీ దోనేపూడి శివరామకృష్ణ వీధిగా నామకరణం చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.99, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

65/486- 64వ డివిజన్ లోని NSC Bose Nagar యస్.సి. కాలనీ లో వి.యం.సి. పార్కుకలదు. ఆ పార్కు నకు స్థానికుల కోరిక మేరకు ఉత్తమ పార్లమెంటేరియన్ మరియు భారత ఉప ప్రధానమంత్రి గౌ. బాబూ జగజ్జీవన్ రామ్ పార్కు గా నామకరణం చేసి మరియు ఆ పార్కు నందు గౌ. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహమును ఏర్పాటు చేయుటకు స్థానికుల విజ్ఞప్తి మేరకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.100, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

66/487- 37వ డివిజన్ నందు గల కెనాల్ రోడ్డుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.101, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

67/488- 37వ డివిజన్ నందు గల పార్కు రోడ్డు కి మాజీ రాష్ట్రపతి భారతదేశం గర్వించదగిన మహనీయులు "శ్రీ అబ్దుల్ కలామ్" గారి పేరు పెట్టవలసినదిగాప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.102, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

68/489- డోర్ నెం.43-106-1-63, 100 అడుగుల జక్కంపూడి కాలనీ రోడ్డు నుండి లోపలికి అనగా వై.వి. రావు ఎస్టేట్ వెనుక వున్న ఖాళీ స్థలాల్లో కార్పోరేషన్ నుండి పర్మిషన్ పొంది ఇళ్ళు నిర్మించుకొని ఇద్దరు నివాసం ఉంటున్నారు. అన్నీ ఖాళీ స్థలాలు, పొలాలు మరియు రోడ్డు నుండి చాలా లోపలికి మట్టి రోడ్డు ద్వారా వెళ్ళవలసి వస్తున్నది. నివాసములు ఏమీ లేనందున దానికిఅడ్రస్ లేదు. వారికి రావలసిన పోస్టల్ కవర్లకు, యితర రవాణాకు అడ్రస్ లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. అక్కడ మట్టి రోడ్డుకు మొదలు వీధి పేరు వున్నయెడల వారికి, వారి తర్వాత వచ్చే వారికి కూడా చిరునామా ఉంటుంది.

కనుక, సదరు పై తెలిపిన రోడ్డుకు "షాలేం స్ట్రీట్" అనే పేరును పెట్టుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.103, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

69/490- 15వ డివిజన్ లో గల "రాయపాటి వెంకట రమణ" వీధి నుండి అడ్డ రోడ్డు లో గల కుడి వైపున ఎదురుగా ఉన్నటువంటి చిన్న రోడ్డునకు "కీ.శే. సంకుల అన్నపూర్ణమ్మ వీధి" గా నామకరణం చేయవలసినదిగా స్థానికులు కోరుచున్నారు. కావున, సదరు వీధినకు "కీ.శే. సంకుల అన్నపూర్ణమ్మవీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.104, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

70/491- చిన్నయసూరి స్ఫూర్తి ప్రదాతగా చిన్నయ సాహితీ పీఠం 2008లో ఏర్పడిననాటి నుండి తెలుగు సంస్కృతిని తెలుగు భాషా ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయు ఉద్దేశ్యముతో ప్రతి సం.ము సాహిత్య సభలను, గోష్టులను నిర్వహించుచూ సాహితీ వేత్తలను సత్కరించుచున్నది. చిన్నయసూరి సాహితీ పీఠం కోస్తా, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణలో కూడా సభ్యులు గల సంస్థ. నవ్యాంధ్ర ప్రదేశ్

ఏర్పడినప్పటి నుండి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తెలుగు భాష, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పెద్ద ఎత్తున ఉద్యమ రీతిలో అనేక రకాల కార్యక్రమాలను ప్రోత్సహించి నిర్వహింపజేయుచున్నది.

శ్రీ మాన్ పరవస్తు చిన్నయసూరి విగ్రహ ప్రతిష్టకు విజయవాడ నగరంలో గల తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణములో అనువైన స్థలమును కేటాయించవలసిదిగా ప్రతిపాదించుచున్నాను.

(సదరు సాహితీ పీఠం వారు తమ సొంత నిధులతో విగ్రహమును నిర్మించుకొనగలరు)

(శ్రీమరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారిని పరవస్తు చిన్నయసూరి సాహితీ పీఠం, విజయవాడ-5 యొక్క ప్రెసిడెంట్ మరియు యితర సభ్యులు చిన్నయసూరి గారి విగ్రహాన్ని తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణములో ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ వ్రాసిన లేఖను యిందుతో జతపరచడమైనది)

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.106, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

71/492- 7వ డివిజన్ లోని శిఖామణి సెంటర్ నందు దిగంగత నేత గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహమును ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

(పై తెల్పిన ఏరియాలో గల నివాసితుల సంతకములతో కూడిన లేఖను యిందుతో జతపరచడమైనది)

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.107, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

72/493- 7వ డివిజన్ లోని సున్నపు బట్టీలు సెంటర్ లోని ఇందిరా నగర్ లో డోర్ నెం.32-13-53/128 నుండి 32-13-53/80 వరకు గల వీధినకు "చర్చి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

(శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వవార్డు మెంబరు గారికి ఇందిరా నగర్ క్రైస్తవులు పై తెల్పిన వీధికి "చర్చి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ వ్రాసిన లేఖను యిందుతో జతపరచడమైనది)

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.108, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

73/494- 7వ డివిజన్ లోని మొగల్ రాజపురం, AJM చర్చి దగ్గర అనగా దిరిశన నాగేశ్వర రావు (32-11-31) ఇంటి వద్ద నుండి మేరీ మాత విగ్రహము వద్ద చుక్కల రమణమ్మ (32-11-30/6/A) ఇంటి వరకు "కత్తుల చంద్ర రావు రోడ్డు" గా నామకరణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

(శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారిని పై తెల్పిన వీధికి నామకరణం చేయవలసినదిగా కోరుతూ సంతకములతో కూడిన అర్జీని యిందుతో జతపరచడమైనది)

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.109, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

74/495- 7వ డివిజన్ లోని వాటర్ ట్యాంక్ రోడ్డులో నెహ్రూ నగర్ మరియు బాడవ పేట మధ్య వున్న రోడ్డు అనగా కొండేటి చిన్నబ్బాయి గారి ఇంటి (36-9-11/A) దగ్గర నుండి సోంగా వజ్ర రావు గారి ఇంటి (37-4-20) వరకు సోంగా స్టీవెన్ వీధి గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారికి పై తెల్పిన వీధికి సోంగా స్టీవెన్ వీధి గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ సదరు ఏరియా నివాసితుల సంతకములతో కూడిన అర్జీని యిందుతో జతపరచడమైనది)

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.110, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

75/496- 7వ డివిజన్ లోని మొగల్ రాజపురం కొత్తమాసు లక్ష్మి ఇంటి (32-11-35/1) దగ్గర నుండి మల్లికేశ్వరపు రాములమ్మ ఇంటి (32-12-9/7) వరకు కత్తుల రత్నం వీధి గా నామకరణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
(శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వవార్డు మెంబరు గారికి పై తెల్పిన వీధికి కత్తుల రత్నం వీధి గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ స్థానికులు వ్రాసిన అర్జీని యిందుతో జతపరచడమైనది)

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.111, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

76/497- 7వ డివిజన్ లోని మొగల్ రాజపురం కొమ్మరవల్లి స్వరూప ఇంటి (32-11-32) దగ్గర నుండి కట్టిపోగు యోహాను ఇంటి (32-11-28) వరకు చోడవరపు ఐజాక్ వీధి గా నామకరణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
(శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వవార్డు మెంబరు గారికి పై తెల్పిన వీధికి చోడవరపు ఐజాక్ వీధి గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ స్థానికులు వ్రాసిన అర్జీని యిందుతో జతపరచడమైనది)

**శ్రీమతి పుప్పాల నర్స కుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.113, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

77/498- 21వ డివిజన్ లో వీధులకు వున్న పేర్లకు బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.115, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

78/499- స్థానిక డివిజన్ లోని నందమూరి నగర్ లోని భారతమాత మందిరం రోడ్డు చివర ఉన్నటువంటి ఏరియానకు “భారతమాత కాలనీ” గా(రి.నెం.153/2020) నామకరణము చేయవలసినదిగా కాలనీ ప్రజలు కోరియున్నారు. కాలనీ నందు రెండు మెయిన్ రోడ్లు, వాటికి అనుసంధానంగాఏడు అడ్డ రోడ్లు కలవు. ఈ ఏరియా మొత్తానికి “భారతమాత కాలనీ” గా నామకరణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

(శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయర్ గారిని పై తెల్పిన వీధికి “భారతమాత కాలనీ” గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ స్థానికులు వ్రాసిన అర్జీని యిందుతో జతపరచడమైనది)

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.117, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

79/500- 43వ డివిజన్ లో ఊర్మిళా సుబ్బారావు నగర్ నందు మద్దిరాల పోలిరెడ్డి గారి విగ్రహము ప్రతిష్టించుటకు మరియు వీధి పేరు నామకరణము చేయుటకు అంగీకరించవలసినదిగా కోరుచున్నాను. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి నగర ప్రచార కమిటీ కార్యదర్శిగా భాధ్యతలు స్వీకరించినప్పటి నుండి తుది శ్వాస వరకు ఎటువంటి స్వార్ధం లేకుండా కృషి చేసినారు. అందువలన మద్దిరాల పోలిరెడ్డి విగ్రహము ప్రతిష్టించుటకు అనుమతించవలసినదిగా కోరడమైనది మరియు వారు నివసిస్తున్న వీధికి మద్దిరాల పోలిరెడ్డి వీధిగా నామకరణము చేయుటకు అనుమతించవలసినడిగా కోరుచున్నాను.

**శ్రీ యలకల చలపతిరావు, 56వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.118, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

80/501- 56వ డివిజన్ ఫ్రైజర్ పేట, ఫ్లోర్ మెన్ బంగళా ఎర్ర కట్ట డౌన్ లో వున్న స్థలము నందు వెలంపల్లి ఫౌండేషన్ వారు తమ సొంత నిధులతో పశ్చిమ నియోజక వర్గ పేద ప్రజలందరికీ ఉపయోగపడే విధంగాఒక కమ్యూనిటీహాలును నిర్మించడం జరిగినది. కమ్యూనిటీ హాలు నిర్మాణము పూర్తి చేసి కార్పోరేషన్ వారికి అప్పగించడం జరిగినది. కావున, సదరు కమ్యూనిటీ హాలుకు “వెలంపల్లి ఫౌండేషన్” అను పేరును నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్, 54వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.119, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

81/502- 54వ డివిజన్ పరిధిలో గల 174వ సచివాలయం (రైతు బజార్ బిల్డింగ్ దగ్గర) వన్ టౌన్ క్షత్రియులందరి కొరకు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గారి విగ్రహ ఏర్పాటు కొరకు క్షత్రియ సేవా సంఘం వారి విజ్ఞాపన లెటర్ ద్వారా గౌరవనీయులు వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ మినిష్టర్ వారిని విగ్రహ ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు. కావున, 174వ సచివాలయం దగ్గర కీర్తిశేషులు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి విగ్రహ ఏర్పాటుకు అనుమతి కొరకు ప్రతిపాదించుచున్నాను.

(యిందుతో పాటు క్షత్రియ సేవా సంఘం వారి లేఖను జతపరచుచున్నాను).

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.121, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

82/503- సంజీవన్ హాస్టల్ నుండి కటాక్షమ్మ వారి ఇంటి వరకు వున్న రోడ్డుకు గతంలో "కలపాల వారి వీధి" అని పేరు కలదు.

ఈ మధ్య కాలములో సదరు రోడ్డును వెడల్పు చేయుట వలన ఆ వీధికి గల బోర్డులు తొలగించినారు.

వెంటనే సదరు వీధికి "కలపాల వారి వీధి" అని బోర్డులు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.122, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

83/504- స్థానికంగా ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ వీధి అని పిలుచుచున్న ప్రాంతములో అందరికీ సుపరిచితుడు స్థానికుడు "శ్రీ పెద్ది కోటేశ్వరరావు గారి వీధి" గా అ వీధికి పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

నెహ్రూ నగర్ రోడ్డు నెం.1 (పోస్ట్ ఆఫీస్ రోడ్డు) కు "శ్రీ పెద్ది కోటేశ్వరరావు గారి వీధి" అని నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను. స్థానికులు అనేక మంది సదరు వీధికి పేరు పెట్టవలసినదిగా విజ్ఞాపనలు చేసియున్నారు.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.123, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

84/505- నల్లగేటు సెంటర్ నందు కీ.శే. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, వంగవీటి రంగా విగ్రహములు గతంలో ఉండేవి. నేషనల్ హైవే రోడ్డు, సట్ రోడ్ల విస్తరణలోఆ విగ్రహములు తొలగించినారు.

స్థానికులు తమ సొంత ఖర్చులతో మరలా విగ్రహములు నిర్మించుకుంటామని అనుమతి కావాలని కోరుచున్నారు.

కావున, అధికారులు సదరు ప్రాంతమును పరిశీలించి విగ్రహములను ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.124, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

85/506- స్థానిక 7వ డివిజన్ లోని మొగల్రాజపురం బోయపాటి మాధవ రావు రోడ్డు ఆనుకొని వున్న డోర్ నెం.32-22-18 నుండి సున్నపు బట్టీలు జంక్షన్ లోని 14 సంఘములకు సంబంధించిన సమాధులు వరకు వెళ్తున్న రోడ్డుకు "పరసా రాజారత్నం రోడ్డు" అని నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను. (యిందుతో పాటు మొగల్రాజపురం నివాసస్తుల యొక్క దరఖాస్తును జతపర్చుచున్నాను)

**శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.125, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

86/507- విజయవాడ – 12, జోజినగర్ రోడ్డు లోని డోర్ నెం.76-16-18బి/1, 76-13-18బి/5 – బి/4 & 76-13-18బి/6 A&B లో వాస్తవ్యులై యుండి స్థానికుల కష్ట నష్టములలో పాల్గొనుచూ స్థానిక సమస్యలను, అవసరములను నగరపాలక సంస్థ అధికారుల మరియు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొనివచ్చి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కారమునకు కృషిచేస్తున్నందున డోర్ నెం.76-16-18బి/1, 76-13-18బి/5 – బి/4 & 76-13-18బి/6 A&B గల వీధిని స్థానికులు "సి.యల్. పురోహిత్" పేరుతో పిలుస్తున్నారు.

కొన్ని కొన్ని అభివృద్ధి పనులను కార్పోరేషన్ వారు చేయవలసిన అవసరము లేకుండా తన సొంత ఖర్చులతో పూర్తి చేస్తున్నారు. దీని కారణముగా స్థానిక ప్రజల నుండి సదరు వీధికి వారి పేరు పెట్టవలసినదిగా అభ్యర్ధనలు వచ్చుచున్నవి.

ప్రస్తుతము సదరు వీధికి ఎటువంటి పేరు లేనందున ఎంతో మందికి ఆదర్శముగా ఉంటున్న వీరి పేరును వారు నివసించుచున్న వీధికి "సి.యల్.పురోహిత్ వీధి" అని పేరు పెట్టుటకు గాను "ముఖేష్ బ్యూటీ వరల్డ్" వారి లేఖపై విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు గారైన శ్రీ వెలంపల్లి శ్రీనివాస్, "సి.యల్. పురోహిత్" గారి పేరును పెట్టవలసినదిగా కమీషనర్ గారికి ఎండార్స్ చేసిన లేఖను యిందుతో జతపరచడమైనది.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.126, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

87/508- 18వ డివిజన్ లో కొత్తగా నిర్మించిన పార్కు యందు దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు డా.శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి విగ్రహము ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ:**

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.142, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

88/509- శ్యామ్ నగర్ లో శేష సాయి కళ్యాణ మండపం వెనుక వైపున ఉత్తరపు గేటుకి ఎదురుగా గల రోడ్డుకు (డోర్ నెం.40-5/5-5 గల రోడ్డు) సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ తీర్మానము నెం.681, తేది: 18-12-2021 నందు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది మరియురోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.3, తేది: 07-04-2022 న, తీర్మానము నెం.40, తేది: 01-08-2022 న మరియు తీర్మానము నెం.91, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్థము వాయిదా వేయడమైనది.)

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.143, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

89/510- 60వ డివిజన్ వాంబే కాలనీ G Block రైల్వే ప్రహరీ గోడ ప్రక్కన వున్న ఖాళీ స్థలం (G Block నుండి అన్నపూర్ణ బార్ వరకు) వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ తీర్మానము నెం.729, తేది: 18-12-2021 నందు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది మరియు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.5, తేది: 07-04-2022 నతీర్మానము నెం.41, తేది: 01-08-2022 న మరియు తీర్మానము నెం.92, తేది: 22-10-2022న కమిటీ పరిశీలనార్థము వాయిదా వేయడమైనది.)

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.144, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

90/511- P&T కాలనీ-3 లో(H.No.56-10-47) పి. కాళేశ్వరరావు గారి ఇంటి వద్ద నుండి (H.No.56-10-11) వి.వెంకట రామి రెడ్డి వారి ఇంటి వరకు సి.సి. రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా కోరుతున్నాను.

(కౌన్సిల్ తీర్మానము నెం.743, తేది: 18-12-2021 నందు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది మరియు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.8, తేది: 07-04-2022న;తీర్మానము నెం.42, తేది: 01-08-2022 న మరియుతీర్మానము నెం.93, తేది: 22-10-2022నకమిటీ పరిశీలనార్థము వాయిదా వేయడమైనది.)

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.145, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

91/512- 8వ డివిజన్ లో కోనేరు లక్ష్మయ్య వీధి మధర్ థెరిస్సా విగ్రహము వద్ద వున్న రోడ్డు పల్లముగా వుండి 7వ డివిజన్ కొండపై నుండి వచ్చు నీరు సైడ్ డ్రైన్స్ ద్వారా ఈ రోడ్డు లోకి ప్రవేశించి పల్లముగా ఉన్నందువలన స్థానికులు చాలా యిబ్బంది పడుతున్నారు. కనుక, ఈ రోడ్డు హైట్ పెంచి సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ తీర్మానము నెం.832, తేది: 19-02-2022 నందు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది మరియు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.15, తేది: 07-04-2022 న; తీర్మానము నెం.45, తేది: 01-08-2022 న మరియు తీర్మానము నెం.94, తేది: 22-10-2022న కమిటీ పరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.146, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

92/513- మురళీనగర్, ఆటోనగర్ నుండి 3వ డివిజన్ లోకి వచ్చుటకు గల కుడివైపున ఉన్న డెడ్ ఎండింగ్ రోడ్డునకు సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (సదరు ప్రాంతమును అధికారులతో పరిశీలించవలసినదిగా కోరుచున్నాను)

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.64, తేది: 01-08-2022 న మరియు తీర్మానము నెం.96,తేది: 22-10-2022న కమిటీ పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.148, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

93/514- ఇబ్రాయిల్ పేట Land mark Apartment ఎదురుగా ఉన్న రోడ్డులో సైడ్ డ్రైన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.105, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.149, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

94/515- శ్యామ్ నగర్ Veenus Apartments వద్ద సైడ్ డ్రైన్ సరిగ్గా లేక పోవటము వలన నీరు ఇళ్ళలోకి చేరుతున్నాయి. సైడ్ డ్రైన్స్ సగములో ఆపివేశారు. కనుక ఆ డ్రైన్స్ చివరి వరకు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.107, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.151, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

95/516- శ్రీలంక కొండమీద గల క్రాస్ రోడ్లకు UGD, సైడ్ డ్రైన్ మరియు రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.113, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.152, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

96/517- యారం వారి వీధిలోని కొండపైన ఇళ్ళకు UGD, సైడ్ డ్రైన్ మరియు రోడ్లు రైలింగ్ సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.114, తేది: 22-10-2022 నందు కమిటీపరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.153, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

97/518- 3వ డివిజన్, కరెన్సీ నగర్ ప్రాంతం లోని రోడ్లు సరిగ్గా లేకపోవడంతో స్కూల్ పిల్లలు మరియు స్థానికులు వర్షం కారణంగా రోడ్లలలో నీరు నిలిచిపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. కావున,

1) పాతూరి వారి వీధి

2) కేతినేని వారి వీధి

3) నీలిశెట్టి వారి వీధి గల రోడ్లు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.115, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి షేక్ రెహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.154, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

98/519- 38వ డివిజన్ మల్లిఖార్జున పేట నందు గతంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు పనులు కొన్ని కారణాల వలన అపివేసినారు. ఆ నిర్మాణం నిలిచి పోయినది. దయచేసి మరల కమ్యూనిటీ హాల్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.122, తేది: 22-10-2022 నందు కమిటీపరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.156, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

99/520- జమీందారు వీధి కొండ మీద చివరి క్రాస్ రోడ్డు లో గల యు.జి.డి. రోడ్డు సైడ్ డ్రైన్ శిధిలమైపోయి ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. కనుక యు.జి.డి. రోడ్డు సైడ్ డ్రైన్ పునరుద్దరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.128, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.157, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

100/521- బెత్లెహెం నగర్ చిన్న చర్చి ఎదురుగా వున్న రోడ్డు యు.జి.డి., సైడ్ డ్రైన్ శిధిలమైపోయినాయి. కనుక వాటిని మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.129, తేది: 22-10-2022 నందు కమిటీపరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.158, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

101/522- మాచవరం అంబేద్కర్ వీధిలో కొండ మీద వున్న ఇళ్ళకు యు.జి.డి., సైడ్ డ్రైన్ సౌకర్యముతో రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.130, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది).

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.159, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

102/523- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో గల సభాపతి రోడ్డు గుంటలు ఏర్పడి వర్షము నీరు నిలిచి ఉండుట ప్రజలు సమస్యలు ఎదుర్కొనుచున్నారు. కావున, స్థానికుల కోరిక మేరకు రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.140, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది).

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.160, తేది.18-01-2023 నందు ప్రతిపాదనలో పేర్కొనబడిన స్థలము ఇరిగేషన్ డిపార్టుమెంటు వారికి చెందినది. కావున, కౌన్సిల్ వారి ఆమోదము పొందిన తదుపరి ఇరిగేషన్ డిపార్టుమెంటు వారిని కోరుటకు తీర్మానించడమైనది:**

103/524- 27వ డివిజన్ నందు బావాజీపేట, అంబేద్కర్ గారి విగ్రహం వెనుక, రైవస్ కాలువ ఒడ్డున, డా. బి.ఆర్. అంబేద్కర్ సామాజిక భవన్ నిర్మాణము కొరకు స్థానిక ప్రజలు అభ్యర్ధించుచున్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్ ను స్థానికులు తమ సొంత నిధులతో నిర్మించుకొనగలరు. కావున, డా. బి.ఆర్. అంబేద్కర్ సామాజిక భవనమును నిర్మించుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.162, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

104/525- 33వ డివిజన్ లోని తిరుమలరాజు రోడ్డు వేసి 40 సంవత్సరములు పైన అయినది. రోడ్డు పల్లంగా వుండటం వలన నీరు నిలబడుతూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కనుక సి.సి. రోడ్డు లేదా బి.టి. రోడ్డు గాని నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.164, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

105/526- 64వ డివిజన్ పరిధిలోని విఘ్నేశ్వర టవర్స్ మరియు మణికంతకాలనీలో సుమారు 95 కుటుంబాలు నివాసము ఉంటున్నారు. పెద్ద, పెద్ద వర్షములు పడినప్పుడు రోడ్లు జలమయంగా మారి మట్టి రోడ్లు కావడం వలన బురద గుంటలుగా ఏర్పడి రాకపోకలకు బాగా యిబ్బందికరంగా ఉంటుందని మణికంత కాలనీ నివాసితులమైన మేము వి.యం.సి. వారికి చెల్లించవలసిన పన్నులను సకాలంలో చెల్లించుచున్నామని అలాగే గత ప్రభుత్వములో కూడా ఈ సమస్యను ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదని కాలనీ పెద్దలు మరియు ఆ ఏరియాలోని అపార్ట్ మెంట్ ప్రెసిడెంట్లు నా దృష్టికి తీసుకొని రాగా ఈ సమస్యను పరిష్కరించేందుకు తారు రోడ్డును త్వరగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.165, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

106/527- 25వ డివిజన్ నందు గల నెహ్రూ వీధి (సీతారామపురం) నందు సి.సి. రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.168, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

107/528- విజయవాడ నగరంలో అనేక డివిజన్లలో వున్న సైడ్ డ్రైన్లు మరియు అవుట్ ఫాల్ డ్రైన్ల వద్ద వివిధ ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లు, వాటర్ పైపు లైన్లు, వివిధ మొక్కలు చెట్లకి సంబంధించిన వేర్లుఅడ్డంగా ఉండుట వలన డ్రైన్లలోని మురుగు నీరు సక్రమంగా ప్రవహించక రోడ్లపై పొంగి ప్రవహిస్తున్నది. దీని వలన ప్రజలు తీవ్ర యిబ్బందులకు గురియగుచున్నారు.

కావున, డ్రైన్ల వద్ద మురుగు నీరు ప్రవాహమునకు అడ్డుగా వున్న వాటర్ పైపు లైన్లు, ప్రైవేటు కేబుల్ వైర్లు మార్పుచేసి ఏర్పాటు చేయుటకు మరియు చెట్ల వేర్లు, మొక్కలు పూర్తిగా తొలగించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.169, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

108/529- 13వ డివిజన్ లో పాడైపోయిన సి.సి. రోడ్లకు ప్యాచ్ వర్క్ లను చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి జి.సుభాషిణి, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.172, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

109/530- 32వ డివిజన్ బసవతారక నగర్ నందు గల కమ్యూనిటీ హాల్ ను డిమాలిష్ చేయడం జరిగినది. అదే ప్రదేశములో ఒక అంతస్తు నిర్మించి, గ్రౌండ్ ఫ్లోర్ గ్రంధాలయమునకు మరియు ఫస్ట్ ఫ్లోర్ ను అంగన్ వాడీ లేదా డ్వాక్రా మీటింగ్ లకు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.177, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

110/531- 26వ డివిజన్ చుట్టుగుంట అల్లూరి సీతారామరాజు వీధిలో గల రాయల్ వాటర్ ప్లాంట్ నుండి బుజ్జి ఎలక్ట్రికల్ వరకు గల డ్రైన్ పనిచేయక పోవటంవలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డ్రైన్ మరమ్మత్తులు చేయించి సామర్ధ్యం పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.178, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

111/532- 26వ డివిజన్ దార్ల వారి వీధిలో మురికి నీరు నిలిచి ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. కావున, కల్వర్టు రైజ్ చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.179, తేది.18-01-2023 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

112/533- 26వ డివిజన్ లో గల 28వ సచివాలయం మరియు మలేరియా ఆఫీస్ కార్యాలయమునకు మరమ్మత్తులు కావలసి ఉన్నందున మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుతున్నాను.

**సెక్రటరీ,**
**విజయవాడ నగరపాలక సంస్థ.**

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.31-01-2023**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

113/534- విజయవాడ నగరపాలక సంస్థ 'వెహికల్ డిపో' ఆధునీకరణ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(నగర విస్తీర్ణ పెరిగి, చెత్త సేకరణకు వివిధ రకాల వెహికల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ నకు వెహికల్స్, వాటర్ సప్లయికి వెహికల్స్ పెరిగినవి. వెహికల్ డిపో వున్న ప్రాంతము సరిపోవుట లేదు. మరియు మెయింటెనెన్సుకు రిపేర్లు వున్న వెహికల్స్ ఆగుటకు సరి అయిన స్థలం లేదు. టెక్నికల్ గా మరింత అభివృద్ధి పరచుట కొరకు)

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

114/535- విజయవాడ నగర వ్యాప్తంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ పెన్షన్ లను అనేక కారణాలు చూపుతూ షుమారు "4054" పెన్షన్లను తొలగించుటకు నోటీసులు ఇచ్చియున్నారు. వీరు అందరూ షుమారు 20 సం.లుగా పెన్షన్లను తీసుకుంటూ ఉన్నారు. కావున తొలగించుటకు నోటీసులు ఇచ్చిన అన్ని పెన్షన్లను తిరిగి పునరుద్దరించి వారికి జీవన ఆధారం అయిన వీటిని తిరిగి ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

115/536- 64వ డివిజన్ పరిధిలో గల నేతాజీ చంద్రబోస్ నగర్ లో నివసించుచున్న SC సామాజిక వర్గం వారు "గత్సేమనే ప్రార్ధనా మందిరం" (చర్చి) ను '25' సం.ల క్రితం చందాలు వేసుకొని నిర్మించుకున్నారు.

చర్చి ప్రాంతం అంతయూ దొంగల భయం మరియు ఆకతాయిలకు అడ్డాగా మారుతుంది.

సదరు పరిస్థితిని దృష్టి నందుంచుకొని చర్చికి సంబంధించిన ప్రాంతాలలో కాంపౌండ్ వాల్ నిర్మించి కాంపౌండ్ కు చర్చి మధ్య భాగంలో CC ఫ్లోరింగ్ తో మెరక చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (సదరు ప్రాంతం వారు స్థానిక MLA గారికి విన్నవించుకొని యున్నారు).

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

116/537- 17వ డివిజన్ లోని తారకరామ నగర్ నందు మెట్లు పాడైపోయినందున కరకట్ట మెట్లను మరియు కల్వర్టులను పాచ్ వర్క్ ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

117/538- 9వ డివిజన్ లో ఉన్నటువంటి "చేపల మార్కెట్" ను ఆధునీకరించవలయును.

స్థానికంగా చుట్టుప్రక్కల '4' డివిజన్ ల ప్రజల అవసరాలకు అందుబాటులో వున్న చేపల మార్కెట్ శిధిలావస్థకు చేరియున్నది.

వెంటనే "చేపల మార్కెట్" ఆధునీకరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ది.31-01-2023 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

118/539- విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజక వర్గము 64వ డివిజన్ నందు గల పాతపాడునకు వెళ్ళు మెయిన్ రోడ్డు క్వారీ మెటీరియల్ రవాణా వాహనముల వలన రోడ్డు బాగా పాడైనందున, సదరు రోడ్డును DMFT (District Mineral Foundation Trust) నిధుల ద్వారా అభివృద్ధి చేయుటకు గాను, గౌరవ సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి బోర్డ్ ఉపాధ్యక్షులు శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు Lr.No.0018/2022/V.C., Dt.25.11.2022 తేదీ గల తమ లేఖ నందు, రాష్ట్ర హోమ్ మరియు విపత్తు నిర్వహణ మరియు జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు వారిని కోరి యున్నారు.

దానికి ప్రత్యుత్తరముగా Lr.No.1104/DMF-NTR/2022, Dt.06.01.2023 నందు Dy. Director of Mines and Geology, విజయవాడ వారు DMFT (District Mineral Foundation Trust) గ్రాంట్ నందు సదరు పనులను చేపట్టుటకు వీలుగా డీటైల్డ్ అంచనా ఖర్చులు పంపవలసినదిగా కౌన్సిల్ తీర్మానము ద్వారా పంపవలసినదిగా తెలియజేసినారు.

అందుపై సదరు పని యొక్క వివరము, అంచనా ఖర్చు ఈ దిగువ తెలిపిన విధముగా పొందు పర్చడమైనది:

| *Sl. No.* | *Name of the Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1. | Widening and Improvement of Pathapadu Road from NSC Bose Nagar Flood Bank to Kundavari Kandrika Village in 64th Division (DMFT Grant) | 340.00 |

పైన తెలుపబడిన పనిని DMFT (District Mineral Foundation Trust) గ్రాంట్ నిధుల నుండి మంజూరు చేయవలసినదిగా Dy.Director of Mines and Geology, Vijayawada గారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.E11-101159/2023)

119/540- విజయవాడ నగరపాలక సంస్థ మధ్య నియోజక వర్గమునకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ G.O. Ms.No.6, Irrigation and CAD (PW-CA-III) Department, Dt.27.01.2014 (బుడమేరు డెవలప్మెంట్ ఫండ్) రూ.47.52 కోట్ల నందు బుడమేరుకు అనుసంధానము అగు డ్రైన్ ల అభివృద్ధికి మంజూరు కాబడినవి. తదుపరి కౌన్సిల్ వారి తీర్మానము CR.No:19/129 మరియు CR.No.19/28 ను అనుసరించి, ప్రభుత్వమునకు వారు GO.Rt.No:327, Municipal Administration & Urban Development (BUDGET) Department, Dated:23.07.2020 నందు "Rejuvenation of Budameru Canal Bund From Rajarajeswari peta to Ayodhya Nagar (Budameru Bridge) (Reach-1)" పనికి గాను రూ.950.00 లక్షలకు మంజూరు చేసినారు. కానీ వివిధ సాంకేతిక కారణముల వలన సదరు పనిని చేపట్టుట వీలు కాలేదు.

విజయవాడ నగర పాలక సంస్థ మధ్య నియోజకవర్గము 1వ డివిజన్ లోని కార్మెల్ నగర్, షిర్డీ సాయి నగర్ మరియు 63వ డివిజన్ లోని రాజీవ్ నగర్, రాధా నగర్, పాయకాపురం మరియు 64వ డివిజన్ కండ్రిక ప్రాంతాలలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు L&T సంస్థ ద్వారా చేపట్టబడిన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నందు కొంత భాగము అసంపూర్తి నిర్మాణములుగా నిలిపి వేయబడినవి. ఈ డ్రైన్లు దేవి నగర్ కట్ట రోడ్డ్ నుండి మరియు వడ్డెర కాలనీ, మెయిన్ రోడ్ నుండి ఎన్.ఎస్.సి బోస్ నగర్ మెయిన్ రోడ్ ను కలుపుతూ కండ్రిక డి.పీ స్టేషన్ ద్వారా బుడమేరు కాలువకు చేరును. ఈ డ్రైన్లు అసంపూర్తి నిర్మాణములు వలన వర్షపు నీరు పారుదల లేక సదరు ప్రాంతాల నందు గల లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నవి. ఈ కనెక్టింగ్ డ్రైన్లు అన్నియు బుడమేరు ప్రధాన కాలువకు అనుసంధానము అగును. కావున బుడమేరు డ్రైన్లు అభివృద్ధి నిమిత్తము మంజూరు కాబడిన మిగులు నిధుల నుండి కార్మెల్ నగర్, షిర్డీ సాయి నగర్ మరియు రాజీవ్ నగర్ కట్ట రోడ్డ్ (ఉత్తరం వైపు), రాధానగర్, గుణదల, పాయకాపురం మరియు కండ్రిక భాగములకు డ్రైన్లు నిర్మాణము చేపట్ట వలసినదిగా గౌరవనీయులైన సెంట్రల్ శాసన సభ్యులు మరియు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు కోరియున్నారు.

అందుపై GO.Rt.No:327 Municipal Administration & Urban Development (BUDGET) Department ,Dated:23.07.2020 నందు మంజూరు అయి సాంకేతిక కారణములు వలన అమలు కానటువంటి పని "Rejuvenation of Budameru Canal Bund From Rajarajeswari peta to Ayodhya Nagar (Budameru Bridge) (Reach-1)" పనికి బదులుగా దిగువ తెలిపిన పనులను బుడమేరు డ్రైన్లు అభివృద్ధి నిమిత్తము మంజూరు కాబడిన నిధుల నుంచి చేయుట కొరకు ప్రతిపాదించటమైనది.

| S. No. | Original Name Of work proposed for cancellation | Est. Amount | S. No. | Alternative Name Of work proposed for approval | Est.Amount (in Lakhs) |
|---|---|---|---|---|---|
| 1 | Rejuvenation of Budameru Canal Bund From Rajarajeswari peta to ayodhya Nagar (Budameru Bridge) (Reach-1) (GO.Rt.No:327 Municipal Administration & Urban Development (BUDGET) Department, | 950.00 Lakhs | 1 | Construction of RCC Drains & Culverts left over in storm water Drain Projects (L&T) at various places of Rajiv nagar katta road in 63rd Division | 317.28 |
| | | | 2 | Construction of RCC Drains & Culverts left over in storm water Drain Projects (L& T) at Carmel Nagar & Shirdi Sai Nagar at 1st Division | 244.59 |
| | | | 3 | Construction of RCC Drian & Culverts Left over in Strom Water Drain Projects (L&T) at Radha Nagar & Kandrika In 63rd & 64th Divisions | 255.82 |
| | | | 4 | Construction of BOX Culvert at Gunadala Railway Gate at 1st Division | 81.45 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | Dated: 23.07.2020) | | 5 | Construction of RCC Drain From Payakapuram Pond to Disney Land Road (Master Plan Road) Major Outfall Drain in 61st Division. | 50.86 |
| | Total Amount (In Lakhs) | 950.00 | | Total Amount (In Lakhs) | 950.00 |

పైన తెలుపబడిన విధముగా సదరు పనులను చేయుట కొరకు ప్రభుత్వము వారి మంజూరు కొరకు పంపుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.
(Rc.E11-101083/2023)

120/541- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందు గతంలో నిర్మాణము చేపట్టబడి నిలిచిపోయిన C+G+9 నూతన కార్యాలయ భవన నిర్మాణమును రూ.800.00 లక్షల అంచనాలతో తిరిగి రాష్ట్ర ప్రభుత్వం రూ.50.96 కోట్ల గ్రాంటు ద్వారా చేపట్టుట జరిగినది. సదరు నిర్మాణపు పనిని మెస్సర్స్ సీతారాం & కో, విజయవాడ వారికి అప్పగించడమైనది. సదరు ఏజన్సీ వారు పనులను చేపట్టి రెండవ మరియు మూడవ అంతస్తులకు పిల్లర్స్ మరియు స్లాబులు పూర్తి చేయుట జరిగినది.

ప్రస్తుతము, విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందు వివిధ విభాగముల అనగా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, రెవిన్యూ, యు.సి.డి, అక్కౌంట్స్, ఎడ్యుకేషన్, అడ్మినిస్ట్రేషన్ మొదలగు విభాగముల కార్యాలయముల అమరికకు చాలా ఇబ్బందిగా వున్నది. వీటికి అదనముగా వార్డు సచివాలయ వ్యవస్థ చేరుట వలన, నూతన కార్యాలయ భవన నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేసుకొని అన్ని విభాగముల కార్యాలయములను సర్దుబాటు చేసుకొనవలసి వున్నది. ఈ క్రమములో ప్రస్తుత ఏజన్సీ వారి అగ్రిమెంట్ నందు పిల్లర్లు, స్లాబులు, పార్టిషన్ గోడలు మాత్రమే వున్నందున, స్లాబు నిర్మాణము పూర్తి కాబడిన 1వ / 2వ అంతస్తు నందు నగరపాలక సంస్థ నందలి వివిధ విభాగముల కార్యాలయములను ఈ క్రింది సదుపాయములతో ఏర్పాటు చేసుకొనుటకు ప్రతిపాదించడమైనది.

- వెలుపలిగోడలు మరియు పార్టిషన్ గోడలు
- అధికారులు మరియు ఉద్యోగులకు ఛాంబర్లు
- ఇంటీరియర్ ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్స్
- శానిటేషన్ మరియు నీటి సరఫరా సదుపాయములు
- ఎలక్ట్రికల్ సదుపాయములు

పై సదుపాయములతో నూతన భవనము 1వ / 2వ అంతస్తు నందు నగర పాలక సంస్థ నందలి వివిధ విభాగముల కార్యాలయములను ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.99కోట్ల రూపాయలను నగర పాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు అవసరమైన పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు ది.16-12-2022వ తేదీన గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో టెండర్లను పిలవడమైనది. సదరు పనికి సంబంధించి టెండర్లను ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా స్వీకరించుటకు ఆఖరు తేది ది.18-01-2023 గా నిర్ణయించడమయినది.

కావున, గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో నగరపాలక సంస్థ నూతన భవనము 1వ / 2వ అంతస్తు నందు నగరపాలక సంస్థ నందలి వివిధ విభాగముల కార్యాలయములను ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.99 కోట్ల రూపాయలను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు చేపట్టిన చర్యలను ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E9 –114566 /2022)

121/542- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, వారు సర్క్యులర్ నెం. Proceedings Roc.No.1175034/2020/Q2, Dt.31-10-2022 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 15వ ఆర్థిక సంఘు నిధులు 2021-22 సంవత్సరమునకు (వాటర్ సప్లై & సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు) నకు గాను **మొత్తము రూ.63,00,00,000/-** కేటాయించినారు. సదరు నిధులతో నీటి సరఫరాకు, సీవరేజుకు సంబంధించిన పనులు మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు / శానిటేషన్ కి సంబంధించిన పనులు చేపట్టవలసినదిగా తెలియచేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు **(A.D.P.)** పరిపాలన మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి సమర్పించవలసియున్నది.

కావున ఈ క్రింది తెలిపిన విధముగా నిర్దిష్టమైన ప్రతిపాదనలు పని యొక్క పేరు మరియు వాటి అంచనా విలువతో సమర్పించడమైనది.

| **Sector** | **S. No.** | **Name of the Work** | **Amount Rs. lakhs** |
|---|---|---|---|
| Sewerage | 1 | Rejuvenation and upgradation of existing STPs to NGT norms (to be dovetailed to Sewerage Projects under AMRUT 2.0) | 755.00 |
| Sewerage | 2 | Providing Sewer Network along with HSCs in uncovered areas of Vijayawada City (to be dovetailed to Sewerage Projects under AMRUT 2.0) | 2245.00 |
| Water Supply | 3 | Providing Water supply facilities like Construction of Intake well, Pipelines, Pump Sets and ESLRs & GLSRs in Vijayawada Municipal Corporation (to be dovetailed to Water Supply Projects under AMRUT 2.0) | 2100.00 |
| | | **Total** | **5100.00** |

కావున పైన తెలిపిన విధముగా పనుల అంచనాల విలువ మొత్తము **రూ.51,00,00,000/- (యాభై ఒక కోట్ల రూపాయలకు)** వాటర్ సప్లై మరియు సీవరేజు సెక్టార్స్ కు 15వ ఆర్థిక సంఘు నిధులలో ప్రతిపాదించి అమృత్ 2.0 ప్రాజెక్ట్ కొరకు నగరపాలక సంస్థ వాటా నిమిత్తము మళ్ళించవలసియున్నది మరియు మిగిలిన రూ.12,00,00,000/- కోట్ల రూపాయలకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు / శానిటేషన్ కి సంబంధించిన పనులు ప్రతిపాదించి చేపట్టవలసియున్నది.

కావున పై తెలిపిన అమృత్ 2.0 వాటర్ సప్లై మరియు సీవరేజ్ పనులకు అవసరమైన నిధులను FY 2021-22 నకు గాను 15వ ఆర్థిక సంఘు నిధులను నగర పాలక సంస్థ వాటా క్రింద మళ్ళించుటకు గౌ॥ మేయర్ గారి యొక్క ముందస్తు అనుమతితో CDMA నుండి ADP మంజూరు కొరకు ENC గారి Lr.No.Rc.CE-112173/2021, Dt: 05-01-2023 ద్వారా కోరడమైనది.

కావున పైన పేర్కొనబడిన విధముగా అమృత్ 2.0 వాటర్ సప్లై మరియు సీవరేజ్ పనులకు అవసరమైన నిధులను FY 2021-22 నకు గాను 15వ ఆర్థిక సంఘ నిధులను నగరపాలక సంస్థ వాటా క్రింద మళ్ళించుటకు గౌ॥ మేయర్ గారి అనుమతితో ముందస్తుగా తీసుకున్న చర్యలను ర్యాటిఫికేషన్ నిమిత్తము తయారుచేసిన కౌన్సిల్ వారి ప్రియాంబుల్ ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.CE-112173/2021)

122/543- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 14వ ఆర్థిక సంఘం - 2019-20 Basic Grant నిధులతో- 20వ మరియు 21వ డివిజనులలో డ్రైన్ల నిర్మాణము మరియు పేవర్ బ్లాకులతో ఎండ్ టు ఎండ్ రోడ్డు వేయుటకుగాను, ప్రొసీడింగ్స్ నెం.5946/2016/B4/BG07, dt:23.01.2020 గల డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులను అనుసరించి ఈ దిగువ తెలిపిన రెండు పనులు చేపట్టుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా కాంట్రాక్టర్లకు వర్కు ఆర్డర్లు ఇవ్వడమైనది.

టేబుల్ - 1

| S.No. | Sanctioned Name of the work | Estimate cost Rs. in Lakhs | Contract Agency |
|---|---|---|---|
| 1 | Providing Foot paths to Guru Nanak Road from National Highway to Auto Nagar Main Road.<br>(Rc.EE-III -103066/2020) (Sl.No.59) | 98.00 | M/s. Maruti Constructions, Vijayawada. |

కోవిడ్– 19 మొదటి మరియు రెండవ దశల నందు అవాంతరముల వలన, నిర్ధేశించిన పని ప్రదేశములు అనుకూలముగా లేకపోవుట, మొదలగు కారణముల వలన ప్రారంభముకాక నిలిపివేయబడి, ప్రస్తుతం సదరు పనులు చేపట్టుటకు అవకాశములేదు. కావున పై టేబుల్–I నందు తెలిపిన పనిని రద్దుపరచి, ఈ పనిస్థానములో, పనులు అత్యవసర ఆవశ్యకత వున్న వేరొక ప్రాంతములోఈ క్రింది చూపబడిన టేబుల్–2 నందు పనిని అవే అంచనా ఖర్చులకు లోబడి చేపట్టుటకు Revised ADP ప్రతిపాదించడమైనది.

టేబుల్ –2 (Revised ADP)

| S. No. | Name of the work | Estimate Cost Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing BT Road with hot mix process to Poly clinic road from NH-16 to Bonda Nagamohanrao road in 8th Division. | 98.00 |

కావున, 14వ ఆర్థిక సంఘము 2019-20 బేసిక్ గ్రాంటు నందు కమీషనర్ మరియు రాష్ట్ర పురపాలక సంచాలకుల వారి కార్యాలయ Proceeding RoC.No.5946/2016/B4-BG-07, Dt.23.01.2020 నందు ఆమోదింపబడిన 59వ పనికి బదులుగా టేబుల్-2 నందు తెలిపిన పనిని చేపట్టుటకు Revised ADP ఆమోదము కొరకు కమిషనర్ & డైరెక్టర్, మునిసిపల్అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిలు వారి అనుమతికి లోబడి గౌ॥మేయరుగారు ముందస్తుగా అనుమతి ఇవ్వడమైనది. కావున సదరు చర్యను ర్యాటిఫై కొరకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(Rc.EE-III/103066/2020)

123/544- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రాణిగారితోట 18వ డివిజన్ నందు ఉన్న రాధాకృష్ణ రోడ్డు నుండి వారధి (తారకరామనగర్ కట్ట) వరకు ప్రస్తుతం ఉన్న డ్రెయిన్ షుమారు 30 సంవత్సరాలు క్రితం అప్పటి జనాభాకు అనుకూలంగా నిర్మించబడింది. ప్రస్తుతం ఉన్న మెయిన్ డ్రెయిన్ డివిజన్ అవసరాలకు సరిపోవుట లేదు మరియు ప్రస్తుతం ఉన్న డ్రెయిన్ పూర్తిగా పాడైపోవటంతో పాటు వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే డ్రెయిన్‌లోని నీరు పొంగి పొర్లుతూ ఇళ్ళలోకి చేరి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది మరియు నేషనల్ హైవే, సర్వీస్ రోడ్డు లోని వర్షపు నీరు కూడా ఈ డ్రెయిన్ నుంచి ప్రవహించటం వలన ఈ డ్రెయిన్ సరిపోవటం లేదు. కావున డివిజన్ కార్పోరేటర్ మరియు కాలనీ వాసుల కోరిక మేరకు వీలైనంత త్వరగా డ్రెయిన్ పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్థిస్తున్నారు. ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారు చేయమని అధికారులను ఆదేశించియున్నారు.

ఇందు నిమిత్తము డివిజన్ నెం.18లోని తారకరామనగర్ కట్ట రాణిగారితోట వెంబడి రాధాకృష్ణ రోడ్డు నుంచి వారధి వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం కోసం 12% GSTతో రూ.81.15 లక్షలతో పని C.R.No.MC/2021-22/708, Dt.18-12-2021 న మంజూరు చేయబడి మూడుసార్లు టెండర్ పిలిచినా బిడ్డర్లు పాల్గొనలేదు అందుకే డివిజన్ కార్పోరేటర్ గారు ఎస్టిమేట్‌ను రెండు భాగాలుగా విభజించాలని ఎగ్జిక్యూటివ్ అధికారి వారిని కోరియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారివారు ఆదేశములను అనుసరించి ఎస్టిమేట్‌ను 18% GST కలిపి రెండు భాగాలుగా తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిలు వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Storm water drain from RadhaKrishna Road to Balaswamy Street along Tarakaramanagar katta Ranigarithota in Division No.18 (Reach 1) | 43.10 |
| 2 | Construction of Storm water drain from Balaswamy Street to Varadhi along Tarakaramanagar katta Ranigarithota in Division No.18 (Reach 2) | 49.16 |
| | Total Amount = | 92.26 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా రివైజ్డ్ అంచనా వ్యయము రూ.92.26 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు కౌన్సిలు వారి అనుమతి కి లోబడి ది.31.11.2022 న గౌ.మేయరు గారు ముందస్తుగా అనుమతి ఇవ్వడమైనది. కావున సదరు చర్యను ర్యాటిపై కొరకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(Rc.EE-III-120701/2022)

124/545- విజయవాడ నగరపాలక సంస్థ లోని వివిధ విభాగముల నందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కౌన్సిలు తీర్మానము నెం.45,

తేది.30-10-2019 మరియు కౌన్సిలు తీర్మానము నెం.30, తేది.22-06-2020 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము, విజయవాడ నగరపాలక సంస్థ యందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కంప్యూటర్ కు సంబంధించి M.S.Office వర్క్ మరియు కంప్యూటర్ కు సంబంధించి ఇతర విధులు నిర్వహించుచున్నారు.

G.O.Ms.No.7 Finance (HR.I-Plg.&Policy) Department, dt.17-01-2022 ప్రకారము గవర్నమెంట్ వారు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.18,500/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు రూ.21,500/-లు ది:01-01-2022 నుండి వేతనములు చెల్లించుట జరుగుచున్నది.

51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ల కౌన్సిలు తీర్మానము నెం.MC/2022-2023/114, తేది.31-03-2023తో ముగియుచున్నది.

కావున, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము (APCOS) డేటా ఎంట్రీ ఆపరేటర్లు 51 మందిని ది:01-04-2023 నుండి ది:31-03-2024 వరకు గల కాలమును కొనసాగించుటకును, వేతనము ఒక్కొక్కరికి రూ.18,500/-లు చొప్పున చెల్లించుటకును, అందులకు 2023-2024 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.1,13,22,000/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు 2 మందికి ది:01-04-2023 నుండి ది:31-03-2024 వరకు గల కాలమును కొనసాగించుటకును, వేతనము ఒక్కొక్కరికి రూ.21,500/-లు చొప్పున చెల్లించుటకును అందులకు 2023-2024 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.5,16,000/-లకు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C6-112947/2021)

125/546- విజయవాడ నగరపాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్ గా గతములో పనిచేసిన శ్రీ బి. వెంకటేశ్వరరావు తను లివర్ వ్యాధితో బాధపడుచున్నందున తనను మెడికల్ ఇన్వాలిడేషన్ గ్రౌండ్స్ పై పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా ది.19.11.2010న కోరినారు. సదరు దరఖాస్తును G.O No.661, GA, dt.23-10-2008 ప్రకారము మెడికల్ బోర్డు వారి రిమార్కులతో డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ వారికి రిఫర్ చేయవలసి ఉన్నది. కానీ అప్పటి సంబంధిత డీలింగ్ అసిస్టెంట్ మరియు సీనియర్ అసిస్టెంట్ C1 శ్రీ జి. ఆంజనేయులు, మేనేజర్ శ్రీ పై. రాజేంద్ర ప్రసాద్ మరియు ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ శ్రీ ఇ. అశోక్ మౌర్య వారు ఫైల్ ను డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ వారికి పంపకుండా సదరు ఉద్యోగిని ది.04-01-2011 నుండి పదవీ విరమణ చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

G.O.No.661, GA, dt.23-10-2008 ప్రకారము మెడికల్ బోర్డు వారి రిమార్కులతో డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ వారికి రిఫర్ చేయకుండా ఉద్యోగిని రిటైర్ చేయుట ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమైనందున రూల్స్-20 APCCS (CC&A) Rules, 1991 ప్రకారము కామన్ ఉత్తర్వులు జారీ చేయుటకుగాను ప్రభుత్వము వారికి ఈ ఆఫీసు వారి లేఖ ఆర్.సి. సి1-151452/2010, Dt.19-02-2013 ద్వారా తెలియజేయడమైనది.

అందుపై, ప్రభుత్వము వారు ఎంక్వైయిరీ చేసి శ్రీ ఇ. అశోక్ మౌర్య, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ మరియు అదనపు కమీషనర్ ఇన్ చార్జి వారిపై G.O.Rt.No.604, MA & UD, dt.02-11-2021 ప్రకారము తదుపరి చర్యలు నిలుపుదల చేయుచూ ఉత్తర్వులు జారీ చేసినారు మరియు

జి.ఓ.యం.ఎస్.నెం.822, జి.ఓ.యం. ఎస్.నెం.823, తేది.31-10-2022 ప్రకారము పదవీ విరమణ చేసిన అప్పటి సంబంధిత డీలింగ్ అసిస్టెంట్ మరియు సీనియర్ అసిస్టెంట్ C1 శ్రీ జి. ఆంజనేయులు, మేనేజర్ శ్రీ వై. రాజేంద్రప్రసాద్ వార్లకు క్రమశిక్షణా చర్యలుగా వారి పింఛను నుండి శాశ్వతముగా 5% మినహాయించవలసినదిగా ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

ప్రభుత్వము వారు జారీ చేసిన 1) జి.ఓ.యం.ఎస్.నెం.822, తేది.31-10-2022 మరియు 2) జి.ఓ.యం. ఎస్.నెం.823, తేది.31-10-2022 జి.వో.లను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-151452/2010 ENo-12742)

126/547- విజయవాడ నగరపాలక సంస్థలో కాంట్రాక్టు పద్ధతిపై పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పని చేయుటకు గాను, ఆసక్తి గల అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరగా 10 మంది దరఖాస్తు చేసుకొనగా వారిలో శ్రీ బొమ్మల శ్రీనివాసు గారు సెలెక్షన్ కమిటీ (ACG, EOA and DCR) వారు అభ్యర్ధుల ప్రతిభలను పరిగణనలోనికి తీసుకొని, శ్రీ బి.శ్రీనివాసు గారి సేవలను గౌరవ వేతనం ప్రాతిపదికన ఆరు నెలల పాటు పి.ఆర్.ఓ. గా ది.17-05-2021న విధులలోనికి చేరినారు. పై విషయమును ప్రభుత్వం వారికి కూడా ఆఫీసు వారు తీసుకొనిన చర్యను ర్యాటిఫికేషన్ చేయుటకు ది.01-06-2021న లేఖ ద్వారా తెలియజేయడమైనది. మరియు ఈ ప్రతిపాదనను ర్యాటిఫికేషన్ కోసం స్టాండింగ్ కమిటీ వారికి పంపగా SCR నెం.5/53, dt:06-09-2021 ప్రకారము ఆరు నెలల పాటు పి.ఆర్.ఓ. గా తీర్మానము చేసినారు. ప్రభుత్వం వారి నుండి ఎటువంటి ర్యాటిఫికేషన్ ఉత్తర్వులు రానందున రిమైండర్ లేఖలు కూడా పంపుట జరిగినది. వారు పనిచేసిన కాలమునకు గాను ది.17.05.2021 నుండి ది.30.06.2021 వరకు గౌరవ వేతనము చెల్లించుట జరిగినది.

నిబంధలకు విరుద్ధముగా పనిచేయుచున్నట్లు గుర్తించి శ్రీ బొమ్మల శ్రీనివాసు, పి.ఆర్.ఓ. గారిని ది.17.09.2021 నుండి విధుల నుండి నిలుపుదల చేయడమైనది కానీ వారు పనిచేసిన కాలము అనగా ది.01.07.2021 నుండి ది.17.09.2021 వరకు గౌరవ వేతనము చెల్లించబడియుండలేదు. మరియు ప్రభుత్వం వారి నుండి ఎటువంటి ర్యాటిఫికేషన్ ఉత్తర్వులు జారీ చేయబడలేదు.

కావున, శ్రీ బొమ్మల శ్రీనివాసు గారు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పనిచేసిన కాలమునకు అనగా ది.01.07.2021 నుండి ది.17.09.2021 వరకు రూ.1,02,667/-లు గౌరవ వెతనమును VMC జనరల ఫండ్స్ నుండి చెల్లించుటకు ప్రభుత్వము వారి నుండి ర్యాటిఫికేషన్ లోబడి అనుమతి మంజూరు కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-149354-09 ENo-5983)

127/548- పేరెంట్స్ కమిటీ తీర్మానం మరియు 18వ డివిజన్ కార్పోరేటర్ గారి అభ్యర్ధన ప్రకారం కృష్ణలంక, విజయవాడలోని 16, 17, 18 డివిజన్లకు దగ్గరలో మున్సిపల్ ఉన్నత పాఠశాలలు లేవు, అందువలన ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్ధులు తమ ఇళ్లకు దూరంగా ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో చేర్పించాల్సి వస్తుంది అని తెలియజేసినారు.

అందుపై 18వ డివిజన్లో ఉన్న విజయవాడలోని రాణిగారితోట TSRMC ప్రాథమిక పాఠశాలను 16, 17, మరియు 18వ డివిజన్ల సమీపంలో మున్సిపల్ హైస్కూల్ లేనందున తాడికొండ

సుబ్బారావు MC ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చాలని సదరు ప్రాంతంలోని పేరెంట్స్ కమిటీ కోరింది.

దీనికి సంబంధించి పాఠశాల సూపర్‌వైజర్లు రాణిగారితోటలోని TSRMC ప్రాథమిక పాఠశాలను సందర్శించి,18వ డివిజన్ కృష్ణలంక రాణిగారితోటలోని తాడికొండ సుబ్బారావు MC ప్రాథమిక పాఠశాల స్లమ్ ఏరియాలో ఉందని తెలియజేసినారు. ఒక కిలో మీటరు పరిధిలో మునిసిపల్ లేదా ప్రభుత్వ – సహాయక పాఠశాల లేనందున, ఐదవ తరగతి విద్యార్థులందరూ తమ డివిజన్ కు దూరంగా ఉన్న పాఠశాలలలో హాజరవుతున్నారు.

కావున రాణిగారితోట TSRMCPS లో ఉన్నత పాఠశాలను ప్రారంభించడం ద్వారా 16, 17, 18వ డివిజన్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

అందువలన,18వ డివిజన్ కార్పోరేటర్ గారి అభ్యర్థన, తల్లిదండ్రుల కమిటీ తీర్మానాన్ని దృష్టిలో ఉంచుకుని రాణిగారితోట TSRMC ప్రాథమిక పాఠశాలను అప్‌గ్రేడేషన్ కొరకు సదరు ఫైలును తగు నిర్ణయం కొరకు విద్యా శాఖ వారికి పంపుటకు, విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి ఆమోదం కోరుతూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.K1-105000/2022)

128/549- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ 1-పరిధిలోని 48వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొండ ప్రాంతము నందు కొండ చరియలు పడకుండా ఐరన్ నెట్ నిర్మించవలసిందిగా 48వ డివిజన్ కార్పోరేటర్ గారి అభ్యర్థన మేరకు కౌన్సిల్ నందు తీర్మానము ఆమోదించడమైనది.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2022-23 రేట్ల ప్రకారము రూ.86,87,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs.in Lakhs |
|---|---|---|
| 1 | 48వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొండ ప్రాంతము నందు కొండ చరియలు పడకుండా ఐరన్ నెట్ నిర్మించుట గురించి.<br>వైశాల్యము: 1800 Sq.M. | 86.87 |
| | మొత్తము | 86.87 |

అంచనా విలువ రూ.86,87,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-101598/2023)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

129/550- విజయవాడ నగర పాలక సంస్థ పరిధి లో 14వ ఆర్థిక సంఘం - 2019-20 Basic Grant నిధులుతో – సర్కిల్-I, II నందు వున్న ఖాళీ స్థలములకు ప్రహరీ గోడ నిర్మించుటకు గాను, ప్రొసీడింగ్ నెం.5946/2016/B4/BG07, Dt:23.01.2020 గల డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులను అనుసరించి ఈ దిగువ తెలిపిన నాలుగు పనులు చేపట్టుటకు గాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా కాంట్రాక్టర్లకు వర్క్ ఆర్డర్లు ఇవ్వడమైనది.

టేబుల్ - I

| *S.No.* | *Sanctioned Name of the work* | *Estimate cost Rs. in Lakhs* | *Contract Agency* |
|---|---|---|---|
| 1 | Construction of Compound wall to vacant sites near D.No.76-48-153/1, D.No.76-40-142, LP No.25/06, D.No.76-1-12B, D.No.76-65-44, 76-68-288, HB Colony (6 locations) Circle-1 area in Division No.28 under 14th Finance Commission Grant 2019-20". | 51.00 | Sri K.Srinivasa Rao, Vijayawada. |
| 2 | Construction of Compound wall to vacant sites near Door No.76-44-209 (LP No.4/03) near pumping station, HB colony,Cir-1 area in Division-28 of VMC. | 16.50 | M/s.Kalpana Construction & Infrastructure, Guntur. |
| 3 | Construction of Compound wall to vacant sites near D.No.77-85/1-41, D.No.77-105-12 in Prajasakthi Nagar, Circle-II area Division No.58 under 14th Finance Commission Grant 2019-20". | 43.50 | Sri G. Samba Siva Rao, Vijayawada. |
| 4 | Construction of compound Wall to vacant sites near Plot No.471, 491, 524 in NSC Bose Nagar, Circle-II area Division No.59 under 14th Finance Commission Grant 2019-20. | 30.50 | Sri K. Koti Reddy, Vijayawada. |

కోవిడ్-19 మొదటి మరియు రెండవ దశల నందు అవాంతరముల వలన, నిర్దేశించిన పని ప్రదేశములు అనుకూలముగా లేకపోవుట, మొదలగు కారణములు వలన ప్రారంభము కాక నిలిపి వేయబడి, ప్రస్తుతం సదరు పనులు చేపట్టుటకు అవకాశము లేదు. కావున పై **టేబుల్–I నందు** నాలుగు పనులను రద్దు పరచి, ఈ పనుల స్థానములో ఆవశ్యకత వున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సంబంధించి **టేబుల్–2 నందు వున్న** పనిని అంచనా ఖర్చులకు లోబడి చేపట్టుటకు Revised ADP ప్రతిపాదించడమైనది.

**టేబుల్ –2 (Revised ADP)**

| *S. No.* | *Name of the work* | *Estimate Cost in Rs. Lakhs* |
|---|---|---|
| 1 | Supply of Portable Compactors with Tipcart Mechanism and Hook Loader in AMOH-1 area. | 133.00 |

పైన తెలిపిన పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరుటకు ది.08-12-2022వ తేదిన కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారు ముందస్తు అనుమతి ఇచ్చియున్నారు. తద్వారా ప్రభుత్వము వారు Proceeding RoC.No.9431/2016/Q2-2, Dt.27.12.2022 ద్వారా పరిపాలన ఆమోదము (Revised ADP) మంజూరు చేసి యున్నారు. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో తీసుకున్న చర్యను రాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.EE PD-III/103571/2020)

130/551- 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు నగర పాలక సంస్థ నిధులను క్లెయిమ్ చేయడానికి, మిలియన్ ప్లస్ మున్సిపల్ కార్పొరేషన్‌లు తప్పనిసరిగా 1) నీటి వనరుల పునరుజ్జీవనం కోసం ప్రాజెక్టులను (3 నం.), 2) మురుగునీటిని రీసైక్లింగ్ & పునర్వినియోగం ప్రాజెక్టు (20 MLD) మరియు 3) నీటి సరఫరా ప్రాజెక్ట్ (1 నం.) లను తప్పనిసరి ప్రాజెక్ట్‌లుగా గుర్తించి చేపట్టాలి. తదుపరి మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం మరియు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ (MoHUA) మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందం అవ్వవలసిఉన్నది. ఈ ప్రకారంగా మిలియన్ ప్లస్ నగరము అయిన విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎమ్ఓయు (MoU) తేది: 29.03.2022 న సంతకం చేయడంతో పాటు వార్షిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన కాపీని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ (MoHUA), GoI కు పంపించడం జరిగినది.

15వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు అనుసరించి MA&UD డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్ వారు జారీచేసిన G.O.Ms.No.78, Dated 14.06.2022 ప్రకారం మిలియన్ ప్లస్ నగరాలు 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు 15వ ఆర్థిక సంఘం కేటాయింపులు జరిపిన విషయాన్ని మరియు చేపట్టవలసిన పనులు గురించి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.

ఈ క్రింది తెలిపిన విధముగా 15వ ఆర్థిక సంఘం నిధులను విజయవాడ నగరపాలక సంస్థకు టైడ్ గ్రాంట్ క్రింద నీటి సరఫరా ప్రాజెక్ట్, సీవరేజీ ప్రాజెక్ట్స్ మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు / శానిటేషన్ కి కేటాయించుట జరిగింది మరియు ప్రతి సంవత్సరము కేటాయించబడిన మొత్తమును నీటి సరఫరా ప్రాజెక్ట్, సీవరేజీ ప్రాజెక్ట్స్ మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు / శానిటేషన్ కి సంబంధించిన పనులు ప్రతిపాదించి చేపట్టవలసియున్నది.

| **వరుస నెం.** | **ఆర్థిక సంవత్సరము** | **కేటాయించిన మొత్తము (రూ.కోట్లలో)** |
|---|---|---|
| 1 | 2021-22 | 63.00 |
| 2 | 2022-23 | 65.00 |
| 3 | 2023-24 | 69.00 |
| 4 | 2024-25 | 73.00 |
| 5 | 2025-26 | 74.00 |
| **Total** | | **344.00** |

తదుపరి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ (MoHUA), GoI ఆదేశాలు అనుసరించి అమృత్ 2.0 పథకము నందు నీటి సరఫరా ప్రాజెక్ట్, సీవరేజీ ప్రాజెక్ట్స్ మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ కు City Water Balance Plan (CWBP) ను తయారు చేసుకొనుట జరిగినది. CWBP లో ఉన్న లోటుపాట్లను పూర్తి చేయడానికి గాను అమృత్ 2.0 ప్రాజెక్టు నందు వాటర్ సప్లై, సీవరేజ్ మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ పనులకు అవసరమైన నిధులను 15వ ఆర్థిక సంఘు నిధుల నుండి నగర పాలక సంస్థ వాటా క్రింద సమకూర్చి ప్రతిపాదనలు చేయుట జరిగినది.

కావున పై తెలిపిన అమృత్ 2.0 ప్రాజెక్టు నందు విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిపాదించిన ఈ క్రింద పేర్కొనబడిన సీవరేజ్ మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ పనులకు స్టేట్ వాటర్ యాక్షన్ ప్లాన్ లో Tranche-1 కు గాను National Level Apex Committe meeting, Dt. 27.10.2022 ద్వారా ఆమోదము పొంది G.O.Ms.No.12 of MA&UD department, Dated 20.01.2023 ద్వారా విడుదల చేయుట జరిగినది.

**Appendix – 2 (S.Nos. 21, 22 & 23)**
**AMRUT 2.0 Tranche-1 Sewerage & Septage Management**
**Details of the Projects appraised and approved by APEX Committee**

| S. No. | Implementing Agency | Project Title | Central Assistance (GoI) | State Fund (GoAP) | ULB Fund | 15th FC Funds | Total Capex | ULB Share Opex | Project Cost (Rs. In Crores) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | PHMED | Upgradation of STPs at Ajith Singh Nagar (20+40Mld), Jakkampudi (20+20Mld) And RL Nagar (10Mld) & DP Stations Infrastructure, Scada Etc., to NGT Norms in Vijayawada Municipal Corporation. | 20.3750 | 0.0000 | 61.1250 | 0.0000 | 81.5000 | 8.1500 | 89.6500 |
| 2 | PHMED | Providing Sewer Network along with House Service Connections (Hscs) In Uncovered Areas of Vijayawada City. | 16.3750 | 0.0000 | 49.1250 | 0.0000 | 65.5000 | 6.5500 | 72.0500 |
| 3 | PHMED | Rejuvenation and Upgradation of Existing (Old)10 MLD STP to 20 MLD STP and (New) 10 MLD MBBR Plant at Auto Nagar to NGT Norms in Vijayawada Municipal Corporation | 10.7500 | 0.0000 | 32.2500 | 0.0000 | 43.0000 | 4.3000 | 47.3000 |
| | | **Total** | **47.5000** | **0.0000** | **142.5000** | **0.0000** | **190.0000** | **19.0000** | **209.0000** |

**Appendix – 3 (S.Nos. 56, 57, 58 & 59)**

**AMRUT 2.0 Tranche-1 Water Body Rejuvenation**

**Details of the Projects appraised and approved by APEX Committee**

| S. No. | Implementing Agency | Project Title | Central Assistance (GoI) | State Fund (GoAP) | ULB Fund | 15th FC Funds | Total Capex | ULB Share Opex | Project Cost (Rs. In Crores) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | APGBC | Rejuvenation of Ryves Canal in Vijayawada Municipal Corporation | 1.5000 | 4.5000 | 0.0000 | 0.0000 | 6.0000 | 0.5000 | 6.5000 |
| 2 | APGBC | Rejuvenation of Eluru Canal in Vijayawada Municipal Corporation | 1.5000 | 4.5000 | 0.0000 | 0.0000 | 6.0000 | 0.5000 | 6.5000 |
| 3 | APGBC | Rejuvenation of Bandar Canal in Vijayawada Municipal Corporation | 1.5000 | 4.5000 | 0.0000 | 0.0000 | 6.0000 | 0.5000 | 6.5000 |
| 4 | APGBC | Rejuvenation of Payakapuram Cheruvu in Vijayawada Municipal Corporation | 0.5600 | 1.6900 | 0.0000 | 0.0000 | 2.2500 | 0.0000 | 2.2500 |
| | | **Total** | **5.0600** | **15.1900** | **0.0000** | **0.0000** | **20.2500** | **1.5000** | **21.7500** |

కావున పైన పేర్కొనబడిన విధముగా అమృత్ 2.0 Tranche-1 లో సీవరేజ్ & సెప్టేజ్ మేనేజ్మెంటు మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ పనులకు అవసరమైన నిధులకు గాను 15వ ఆర్ధిక సంఘు నిధుల నుండి నగరపాలక సంస్థ వాటా క్రింద సమకూర్చుటకు మరియు MA&UD డిపార్ట్మెంటు G.O.Ms.No.12, Dated 20.01.2023 ప్రభుత్వము వారి ఆదేశాలకు అనుగుణముగా పైన తెలుపబడిన పనులు జరిపించుటకు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.CE-112173/2021)

131/552- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ప్రతిష్ఠాత్మకముగా ప్రవేశపెట్టిన "వై.యస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం" లో భాగముగా ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము 1923 సెక్షను 5 ననుసరించి అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కృష్ణా జిల్లా, మచిలీపట్టణం వారు ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము 1923 సెక్షను 6(1) ప్రకారం గెజిట్ నెంబర్ :12/5, తేది.14-12-2020 మరియు గెజిట్ నెంబరు :8/2, తేది.31-08-2021 ద్వారా కృష్ణా జిల్లా గెజిట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రీ సర్వే నిర్వహించుటకు నోటిఫికేషన్ జారీ చేసియున్నారు.

సదరు వై.యెస్.ఆర్. శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకము ద్వారా దళారీ వ్యవస్థకు స్వస్తి పలుకుతూ పారదర్శకంగా నిష్పక్షపాతంగా అవినీతికి తావు లేకుండా అస్తవ్యస్తంగా ఉన్న సర్వే రికార్డుల స్వచ్ఛీకరణ, వాస్తవంగా ఉన్న భూముల విస్తీర్ణం ప్రకారం రికార్డుల తయారీ కొరకు, 61.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు సుమారు 2.5 లక్షల భూ యజమాన్యపు హక్కులు కలిగిన విజయవాడ నగరపాలక సంస్థను కార్స్ టెక్నాలజీ, డ్రోన్స్, రోవర్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా ఖచ్చితమైన భూ స్థితిని ప్రతి వార్డులోని సర్వే టీం లతో రీ సర్వే నిర్వహించబడుతుంది.

సదరు రీ సర్వే కార్యక్రమాన్ని వార్డు ప్లానింగ్ సెక్రటరీ, అడ్మిన్ సెక్రటరీ, ఎమినీటీస్ సెక్రటరీ మరియు వి.ఆర్.ఓ ద్వారా నిర్వహిస్తారు. రీ సర్వే భాగముగా సంబంధిత భూ యజమానులు వారి సరిహద్దులు మరియు హక్కు పత్రాలు చూపించవలసి ఉంటుంది.

సర్వే పూర్తి అయిన తరువాత ప్రతి ఆస్తికి ఖచ్చితమైన కొలతలు, విస్తీర్ణము మరియు భూ ఆకాంక్ష రేఖాంశాలతో కూడిన విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగిన భూ కమత పటము మరియు శాశ్వత భూ హక్కు పత్రం ఇవ్వబడుతుంది మరియు ల్యాండ్ రిజిస్టర్ నందు వివరాలు నమోదు చేయబడతాయి.

ప్రతి యజమానికి నమోదు చేయబడిన రికార్డులు 9(2) నోటీసు ద్వారా తెలియపరుస్తారు. ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సర్వే బృందాలకు అప్పీలు చేసుకున్న యెడల సత్వరం పరిష్కారం చేయడానికి మొబైల్ మెజిస్ట్రేట్ ఏర్పాటు చేయబడినది.

ఈ పథకము ద్వారా భూ యజమానులకు తమ భూములపై వేరొకరు సవాల్ చేయడానికి వీలులేని శాశ్వత హక్కులు మరియు భవిష్యత్తులో లావాదీవీలు సులభతరం అవుతుందని తెలియచెయటమైనది.

ఇందుపై రాష్ట్రము నందు రీ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి కమీషనర్ మరియు డైరెక్టర్, పురపరిపాలన శాఖ, ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయం నుండి సాఫ్ట్ వేర్ మద్దతుతో సహా రోవర్లు, టాబ్ లు, డెస్క్ టాప్‌లు & ప్రింటర్లు వంటి పరికరాలను కొనుగోలు చేయడానికి రాష్ట్రము నందు 17 మునిసిపల్ కార్పోరేషన్ల నుండి రూ.11.60 కోట్ల నిధులను సమీకరించడానికి మరియు దానిని DDO యొక్క కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఖాతాకు బదిలీ చేయడానికి ప్రభుత్వం మెమో నెంబర్ 1901432/M2/2022, తేది.17-11-2022 ద్వారా ఆదేశించియున్నారు. (వివరములు పట్టిక జత చేయటమైనది) మరియు సదరు మొత్తమును కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క DDO ఖాతాకు బదిలీ చేయవలసిందిగా శ్రీయుత కమీషనర్ మరియు డైరెక్టర్, పురపరిపాలన శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు వారి లేఖ ద్వారా 17 మునిసిపల్ కమిషనర్లను అభ్యర్ధించినారు.

తదుపరి శ్రీయుత కమీషనర్ మరియు డైరెక్టర్, పురపరిపాలన శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు వారి లేఖ నెంబర్ Roc.No.11030/50/2022, తేది.18-11-2022 ద్వారా రీ సర్వే నకు సంబంధించి విజయవాడ నగరపాలక సంస్థ నుండి రూ.1,33,00,000/- లు (ఒక కోటి ముప్పై మూడు లక్షలు రూపాయలు మాత్రమే) CDMD అకౌంట్ నకు చెల్లించవలసిందిగా MA&UD మెమో నెంబర్.1901432/M2 /2022, తేది.17-11-2022 ద్వారా ఉత్తర్వులు జారీ చేసియునారు.

పైన తెలియపరిచిన రీ సర్వే ప్రక్రియను విజయవాడ నగరపాలక సంస్థ నందు నిర్వహించుటకు మరియు పైన తెలిపిన రూ.1,33,00,000/- లు (ఒక కోటి ముప్పై మూడు లక్షలు రూపాయలు మాత్రమే) మొత్తమును శ్రీయుత కమీషనర్ మరియు డైరెక్టర్, పురపరిపాలన శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారికి చెల్లించిన అధికారుల చర్యను ర్యాటిఫై చేయుటకు గాను వ్రాయబడిన ఆఫీస్ సూచనను చదవటమైనది.

(ఆర్.సి. జి7-121711/2022)

132/553- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 నెంబర్ల శానిటరీ డివిజన్లు కలవు. విజయవాడ నగరపాలక సంస్థ స్వయముగా సెవెన్ స్టార్ సిటీగా నిర్ణయించుకొవడము జరిగినది. ప్రతినిత్యం ఈ క్రిందిన పేర్కొనబడిన 24 అంశములు చేపట్టబడుచున్నవి. సదరు వివరములు:

1) ఇంటి నుండి చెత్త సేకరణ.

2) తడి మరియు పొడి చెత్త విభజన.

3) వీధులు చిమ్ముట మరియు లిట్టర్ బిన్స్.

4) ఎక్కువ చెత్త ఉత్పన్నం చేయు వారిని గుర్తించి వారిచే సేకరింపచేయుట.

5) సి & డి వేస్ట్ సేకరణ.

6) తడిచెత్త ప్రోసెసింగ్.

7) పొడిచెత్త ప్రోసెసింగ్.

8) డంపింగ్ సైట్స్ రెమిడియేషన్స్.

9) సమస్యల పరిష్కరణ.

10) ప్లాస్టిక్ నిషేధము.

11) యూజర్ ఫీ కలెక్షన్స్.

12) ఐ.ఇ.సి మరియు కెపాసిటీ బిల్డింగ్.

13) సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్లింగ్.

14) స్కీనింగ్ అఫ్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు.

15) సి & డి వేస్ట్ ప్రోసెసింగ్.

16) జియో మ్యాపింగ్ ఆఫ్ వేస్ట్ సదుపాయములు.

17) జియో మ్యాపింగ్ ఆఫ్ శానిటరీ డివిజన్లు.

18) నగర సుందరీకరణ.

19) ఆన్-సైట్ వేస్ట్ ప్రాసెసింగ్.

20) సి & డి వేస్ట్ ప్రోసెసింగ్ మరియు రీ-సైక్లింగ్.

21) సి & డి వేస్ట్ మెటీరియల్స్ ఉపయోగించుట.

22) వేస్ట్ ను ప్రొడక్ట్స్ గా మార్చి అమ్మడము.

23) శానిటరీ మరియు డొమెస్టిక్ హానికర వేస్ట్ ను ప్రోసెసింగ్ చేయడము.

24) సాలిడ్ వేస్ట్ మేనేజుమెంటును డిజిటల్ మానిటరింగ్.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ సదరు పై కార్యక్రమములు నిర్వహించుచున్నందున సిటీని 7 స్టార్ (సెవెన్ స్టార్) గా స్వయముగా నిర్ణయించుకున్న విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-101545/2023)

133/554- గౌరవ సభ్యులు శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు మరియు వైస్ చైర్మెన్: మంచి నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ మరియు స్థాయి సంఘు సభ్యుల వారు బందరు రోడ్డు స్టేడియం నుంచి బిషప్ హాజరయ్య స్కూలు వరకు వున్న రోడ్డుకు ప్రముఖ వైద్యుడు, నగర ప్రజలకు సుపరిచితుడు డా. M.J.Naidu గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచూ స్థానిక ప్రజల విజ్ఞాపన పత్రమును జతపరుచుచూ క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.114, తేది.18-01-2023 నందు ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

పై తీర్మానము ననుసరించి, ఆఫీసు రిమార్కులను ఈ క్రింది విధముగా కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

భూమిపై తనిఖీ చేయగా విజయవాడ బిషప్ హాజరయ్య స్కూలు ప్రధాన గేటు నుండి బందరు రోడ్డు వైపు వెళ్ళు రోడ్డు నందు ఇందిరాగాంధి మునిసిపల్ స్టేడియం వరకు గల రోడ్డునకు ప్రస్తుతము స్టేడియం రోడ్డుగా పిలువబడుచున్నది.

కావున, రికార్డుల ప్రకారం సదరు ఏరియాకు ఎటువంటి నామకరణము లేనందున గౌరవ సభ్యులు శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు మరియు వైస్ చైర్మెన్: మంచి నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ మరియు స్థాయి సంఘు సభ్యుల వారి ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన చట్టము 1955 నందలి సెక్షన్ 418 ననుసరించి బిషప్ హాజరయ్య స్కూలు ప్రధాన గేటు నుండి బందరు రోడ్డు వైపు వెళ్ళు రోడ్డు చివర గల ఇందిరాగాంధి మునిసిపల్ స్టేడియం వరకు గల రోడ్డునకు ప్రతిపాదిత **డా. ఎం.జె.నాయుడు గారి రోడ్డు** గా నామకరణము చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.జి4-101541/2023)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి శాసన మండలి సభ్యులైన శ్రీ మహమ్మద్ రుహుల్లా గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 2) శ్రీమతి బలసాని మణిమ్మ, 3) శ్రీ వియ్యపు అమర్ నాథ్, 4) శ్రీమతి కుక్కల అనిత & 5) శ్రీమతి ఉమ్మడి రమాదేవి గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము**

***

134/555- విజయవాడ లోని సింగ్ నగర్ ప్రాంతములో నాటి గౌరవ ముఖ్యమంత్రి (దివంగత) శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు కాంగ్రెస్స్ పార్టీ అధికారంలో ఉన్న సమయములో బలహీన వర్గాలకు ఇళ్ళు కేటాయించాలనియూ, తమ ప్రియతమ నేత హయాంలో చాలా మంది ముస్లిం సోదరులు గృహాల ద్వారా లబ్ది పొందారనియు వారికి పండుగ సమయంలో ముస్లిం సోదరులు సమూహముగా కలిసి ప్రార్ధనలు చేయడానికి అవకాశం లేనందున ఆ ప్రాంతంలో మసీదు అవసరమని మసీదు నిర్మాణం కోసం విజయవాడ లోని ముత్యాలంపాడు గ్రామం లోని వార్డు నెం.15, బ్లాకు నెం.10 లో NTS నెం.3(P), 5(P), 6(P) నందు 566.93 చ.గ. విస్తీర్ణంలో స్థలాన్ని ఉచితంగా కేటాయించాలని అందులో మా తల్లి గారైన (దివంగత) యండి.కరిమున్నిసా గారి పేరు పైన నా స్వంత ఖర్చులతో మసీదు నిర్మాణము చేపట్టగలనని ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వారిని కోరియున్నాను. తదుపరి పరిశీలనలో ఫిష్ మార్కెట్ మరియు ఎక్సెల్ ప్లాంట్ కు ఎదురుగా ఐకానిక్ పార్క్కు మరియు అపార్టుమెంట్లకు మధ్య గల ఏరియాలో 50 అడుగులు రోడ్డుకు దక్షిణం వైపున వార్డు నెంబరు: 59, రెవెన్యూ వార్డు నెంబరు: 15, బ్లాకు నెంబరు: 11, ఎన్.టి.ఎస్. నెంబరు: 1 నందు *777.77* చ.గజములు లేదా 650.22 చ.మీ. స్థలము మసీదు నిర్మాణమునకు అనువుగా కలదని గుర్తించడమైనది.

కావున మసీదు నిర్మాణం కోసం విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు చెందిన *777.77* చ.గజములు లేదా 650.22 చ.మీ. స్థలమును ఉచితంగా కేటాయించుటకు గాను ప్రభుత్వము వారికి ప్రతిపాదనలు పంపవలసినదిగా కోరి గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ ముందుంచడమైనది.

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.31-01-2023 మంగళవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,**<br>మేయరు మరియు సభాధ్యక్షులు. | 36) | శ్రీమతి బలసాని మణిమ్మ |
| 2) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,**<br>డిప్యూటీ మేయరు. | 37) | శ్రీ బాలి గోవిందు |
| 3) | **శ్రీమతి బెల్లం దుర్గ,**<br>డిప్యూటీ మేయరు. | 38) | శ్రీమతి షేక్ రెహమతున్నీసా |
| 4) | శ్రీమతి ఉద్దంటి సునీత | 39) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘువ |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి | 40) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 41) | శ్రీ ఎమ్ డి. ఇర్ఫాన్ |
| 7) | శ్రీ జాస్తి సాంబశివ రావు | 42) | శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి |
| 8) | శ్రీ కలపాల అంబేద్కర్ | 43) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 9) | శ్రీ వియ్యపు అమరనాధ్ | 44) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 10) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 45) | కుమారి మైలవరపు మాధురీ లావణ్య |
| 11) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 46) | శ్రీమతి గోదావరి గంగ |
| 12) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 47) | శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి |
| 13) | శ్రీమతి దేవినేని అపర్ణ | 48) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 14) | శ్రీమతి కేశినేని శ్వేతా చౌదరి | 49) | శ్రీ బోయి సత్యబాబు |
| 15) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 50) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 16) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 51) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 17) | శ్రీ చింతల సాంబశివ రావు | 52) | శ్రీ మహాదేవు అప్పాజీరావు |
| 18) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 53) | శ్రీ అబ్దుల్ అకీట్ అర్షద్ |
| 19) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 54) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు |
| 20) | శ్రీ వెంకట సత్యనారాయణ | 50) | శ్రీ యలకల చలపతి రావు |
| 21) | శ్రీమతి మహమ్మద్ రెహానా నాహిద్ | 55) | శ్రీమతి ఇసరపు దేవి |
| 22) | శ్రీ అడపా శేషగిరి | 56) | శ్రీమతి మొహమ్మద్ షాహీనా సుల్తానా |
| 23) | శ్రీమతి పుప్పాల నరస కుమారి | 57) | శ్రీమతి కంచి దుర్గ |
| 24) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 58) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 25) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 59) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 26) | శ్రీమతి కుక్కల అనిత | 60) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 27) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | 61) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 28) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | | |
| 29) | శ్రీమతి కొండాయగుంట మల్లేశ్వరి | | **కో-ఆప్టెడ్ సభ్యులు:** |
| 30) | శ్రీమతి వీరమాచనేని లలిత | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 31) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 2) | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 33) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి | 3) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 34) | శ్రీ చన్నగిరి రామమోహన రావు | | |
| 35) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి | | |

**ఎక్స్-అఫిషియో సభ్యులు:**

| | |
|---|---|
| 1) | శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మధ్య నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 2) | శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 3) | శ్రీ ఎమ్ డి. రుహుల్లా, శాసన మండలి సభ్యులు. |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

**సంతాప తీర్మానములు:**

1) ది.21-11-2022వ తేదీన శ్రీ మండాపు వెంకటేశ్వర రావు గారు మరణించినారు. 1981 నుండి 1986 వరకు కృష్ణలంక ప్రాంతము నుండి 40వ డివిజన్ [CPI (M)] కార్పోరేటర్ గా ఎన్నికై ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేసినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ కౌన్సిల్ సమావేశము ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

2) ది.13-01-2023వ తేదీన శ్రీ కొలుసు పెద్ది రెడ్డియ్య యాదవ్ గారు మరణించినారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా ఎన్నిక కాబడిన ఆయన నియోజవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ కౌన్సిల్ సమావేశము ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నాము.

| | |
|---|---|
| 1/422 | ధృవపరచడమైనది. |
| 2/423 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/424 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| 4/425 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| 5/426 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| 6/427 | ర్యాటిఫై చేయడమైనది |
| 7/428 | ర్యాటిఫై చేయడమైనది |
| 8/429 | ర్యాటిఫై చేయడమైనది |
| 9/430 | రికార్డు చేయడమైనది |
| 10/431 | నగరపాలక సంస్థ నిర్మించే కమర్షియల్ కాంప్లెక్స్ లకు మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలు చేసే నిర్మాణాలకు కూడా పార్కింగ్ ప్లేసులు విధిగా ఏర్పాటు చేసే విధముగా చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 11/432 | రోడ్స్ అండ్ బిల్డింగ్స్ (R&B) డిపార్టుమెంటు కు రిఫర్ చేయడమైనది. |
| 12/433 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 13/434 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 14/435 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 15/436 | పందులు నగరములో తిరగకుండా, RS.No.75/5 పాతపాడు ప్రాంతములో 53 మంది పందుల పెంపకం దారులకు 2 సెంట్లు స్థలం కేటాయించి షెడ్లు, బోరింగ్ పంపులు, కరెంటు ఏర్పాటు చేయడం జరిగినదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 16/437, 19/440, 35/456, 36/457 & 114/535 | వివిధ కేటగిరీలలో మొత్తం పించన్లు 2019వ సంవత్సరములో 52,855 వుంటే 2023వ సంవత్సరానికి 69,233కు పెంచడం జరిగినది. పింఛన్ల పెంపుదల రూ.2000/-ల నుండి రూ.2750/-లకు పెంచటం జరిగినది. సామాజిక పింఛన్ల వ్యయం 2019లో రూ.11.29 కోట్లు వుండగా 2023లో రూ.19.39 కోట్లుగా వ్యయం పెరిగినది. చిన్న చిన్న లోపాలతో తొలగించినవి రివైజ్ చేయుట జరుగుతుందని తెలియజేయుచూ తీర్మానించడమైనది. పై అంశములపై జరిగిన చర్చా సమయంలో అధ్యక్షుల వారైన గౌరవ మేయర్ గారు అనేకమార్లు సభా కార్యక్రమాలకు అంతరాయము కలిగించవద్దని, సభా మర్యాదలను అతిక్రమించి ప్రవర్తించవద్దని అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ సభా కార్యక్రమాలకు అంతరాయము కలిగించుచున్నందున, సి.పి.ఐ.(యం.) ఫ్లోర్ లీడర్ - శ్రీ బోయి సత్యబాబు గారిని; టి.డి.పి. ఫ్లోర్ లీడర్ - శ్రీ నెలిబండ్ల బాలస్వామి గారిని మరియు టి.డి.పి. సభ్యులైన శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ మరియు శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు గారులను సభాధ్యక్షులైన గౌ. మేయర్ గారు సభ నుండి సస్పెండ్ చేసినారు. అందుకు నిరసనగా మిగిలిన టి.డి.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 17/438 | ప్రోటోకాల్ నిబంధనలు అధికారులు తప్పకుండా పాటించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 18/439 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 20/441 | వివిధ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర వేయుచున్నప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. |
| 21/442 | స్కూల్స్, కాలేజీలు వదిలినప్పుడు ట్రాఫిక్ నకు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రైవేటు స్కూళ్ళు, కాలేజి యాజమాన్యుల వారికి అధికారులు తగు సూచనలు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 22/443 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 23/444 | 75 గజముల స్థలం ఉన్న వారికి ప్రభుత్వం ఉచితముగా రిజిస్ట్రేషన్ చేయుటకు తీర్మానించడమైనది. |
| 24/445 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 25/446 | అభివృద్ధి పనులు జరుగుచున్నవని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 26/447 | G.O.Ms.No.5 ప్రకారం మరణించిన వారికి 5 లక్షలు ఇవ్వడం జరుగుచున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 27/448 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 28/449 | ప్రతిపాదన ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 29/450 | ప్రభుత్వం FRS విధానాన్ని కార్మికుల సేవలను నిర్ణీత పని గంటలలో సజావుగా వినియోగించుకొనుటకు అమలు చేయుచూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 30/451 | చట్ట ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 31/452 | ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 32/453 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 33/454 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 34/455 | వివిధ రిజర్వాయర్ల వద్ద క్లీనింగ్ టైం తెలియజేయుచూ పెయింట్ బోర్డులు ఉన్నవని తెలియజేయుచూ ప్రజలకు శుభ్రపరచిన రక్షిత మంచి నీటిని అందించుటలో ఎటువంటి అశ్రద్ధ వహించవద్దని అధికారులకు తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 37/458 | ప్రభుత్వం FRS విధానాన్ని కార్మికుల సేవలను నిర్ణీత పని గంటలలో సజావుగా వినియోగించుకొనుటకు అమలు చేయుచూ తీర్మానించడమైనది. |
| 38/459 | ప్రతిపాదనను ఆమోదించడమైనది |
| 39/460 | ప్రతిపాదనను ఆమోదించడమైనది |
| 40/461 | ప్రతిపాదనను ఆమోదించడమైనది |
| 41/462 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 42/463 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 43/464 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 44/465 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 45/466 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 46/467 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 47/468 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 48/469 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 49/470 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 50/471 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 51/472 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 52/473 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 53/474 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 54/475 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 55/476 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 56/477 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 57/478 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 58/479 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 59/480 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 60/481 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 61/482 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 62/483 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 63/484 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 64/485 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 65/486 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 66/487 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 67/488 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 68/489 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 69/490 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 70/491 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 71/492 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 72/493 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 73/494 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 74/495 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 75/496 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 76/497 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 77/498 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 78/499 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 79/500 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 80/501 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 81/502 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 82/503 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 83/504 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 84/505 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 85/506 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 86/507 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 87/508 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 88/509 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 89/510 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 90/511 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 91/512 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 92/513 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 93/514 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 94/515 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 95/516 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 96/517 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 97/518 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 98/519 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 99/520 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 100/521 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 101/522 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 102/523 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 103/524 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 104/525 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 105/526 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 106/527 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 107/528 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 108/529 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 109/530 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 110/531 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 111/532 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 112/533 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| | **Additional Agenda U/s.88 (J)** : |
| 113/534 | వెహికల్స్ డిపోను సర్కిల్స్ వారీగా ఏర్పాటుచేసి వాటి నిర్వహణ / రిపేర్లు పర్యవేక్షించుటకు అర్హత కలిగిన టెక్నికల్ సిబ్బంది వారీగా ఏర్పాటు చేసినట్లైతే ఫ్యూయల్ ఆదా చేయవచ్చును మరియు వెహికల్స్ కూడా సకాలములో ఫీల్డ్ కు వెళ్ళుటకు అవకాశం కలదు. సదరు విషయములను పరిగణనలోకి తీసుకొని వీలైనంత త్వరగా అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 115/536 | తిరస్కరించడమైనది. |
| 116/537 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 117/538 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 118/539 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 119/540 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 120/541 | ర్యాటిఫై చేయడమైనది. |
| 121/542 | ర్యాటిఫై చేయడమైనది. |
| 122/543 | ర్యాటిఫై చేయడమైనది. |
| 123/544 | ర్యాటిఫై చేయడమైనది. |
| 124/545 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 125/546 | రికార్డు చేయుచూ ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 126/547 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| 127/548 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| 128/549 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| | **Additional Agenda 88 (K) :** |
| 129/550 | ర్యాటిఫై చేయడమైనది. |
| 130/551 | సమాచారము రికార్డు చేయడమైనది. |
| 131/552 | ర్యాటిఫై చేయడమైనది. |
| 132/553 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| 133/554 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది |
| 134/555 | సదరు స్థలమును ఉచితంగా ఇచ్చుటకు ఆమోదించుచూ ప్రభుత్వము వారి అనుమతికి లోబడి తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.01-45 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.